అనుదినం.. జనస్వరం
నిజామాబాద్-కామారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8 పేజీలు
మంగళవారం 12 సెప్టెంబర్ 2023

నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

నేరాల నియంత్రణకు చర్యలు

- సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నాం
- సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- నవతెలంగాణతో ఏసీపీ జగదీశ్ చందర్



4లో..

అటవీ సంరక్షణకు చర్యలు

- అర్బన్‌ఫారెస్ట్‌ను మరింత అభివృద్ధి చేస్తాం
- ఆర్మూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి టి శ్రీనివాస్

5లో..

ఎందరికో ఆయన స్ఫూర్తి..

- అట్టడుగు స్థాయి నుండి ఎంపిడిఓగా
- కూలి పనులు చేస్తూనే విద్యాభ్యాసం
- అనుకున్నది సాధించిన రాములు నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వ్యవసాయ, అటవీ ప్రాంతంలో ఉండే పండ్లు ఫలాలు కుడా గట్టుకుని అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడం ఆనాడు గగనమే.. అయినా ఉన్నత చదువులు చదవాలని ఏకైక లక్ష్యంతో తాండకు కిలోమీటర్లు దూరంలో ఉన్న పాఠశాలకు కాలిబాటన వెళ్తూ ప్రాథమిక స్థాయి, ఉన్నతస్థాయి విద్యనభ్యసించారు. ఆపై చదువులకు జిల్లా కేంద్రాల్లోనే వసతి గృహంలో ఉన్నారు. సెలవులు దొరికినప్పుడల్లా దుకాణాలలో, జ్యూస్ సెంటర్లలో పనులు చేస్తూ పరీక్ష ఫీజులకు, ఇతర ఖర్చులకు తల్లిదండ్రులకు ఇబ్బందులు పెట్టకుండా చదువులను పూర్తి చేసిన రాములు నాయక్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు.

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని బంజేపల్లి గ్రామపంచాయతీ (ఉమ్మడి సోమారిపేట్ గ్రామ పంచాయతీ) పరిధిలోని గుడితండాకు చెందిన సక్రియ, గోరీబాయిలకు ఆరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఐదవ సంతానం ఎంపీడీవో రాములు నాయక్. నాల్గవ తరగతి వరకు గుడితండాకు 5కిలోమిటర్ల దూరంలో కాలినడకన వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. ఐదవతరగతి నుండి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాయిస్ హాస్టల్‌లో, ఇంటర్ నుండి డిగ్రీ వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో చదువుకున్నారు. తల్లిదండ్రులకు ఉన్న కొద్ది పాటి వ్యవసాయ పనులు, ఇతర చోట్ల పనులు చేస్తూనే 1996లో గ్రూప్-4లో ఎంపైకై కామారెడ్డి ఎంపిడిఓ కార్యాలయంలో టైపిస్టుగా విధుల్లో చేరారు. పదోన్నతి పొంది నిజామాబాద్ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా 2005లో, 2011 నుండి 2014 వరకు సదాశివ్ నగర్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా, 2014లో నవీపేట్ ఈఓపిఆర్డిగా ఐదేళ్ల పాటు విధులు నిర్వహించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని నిజాంసాగర్ ఇంచార్జీ ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వహించారు. పదోన్నతి పొంది 2019 నుండి ఇందల్ వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పుర్తి స్థాయి (ఎంపిడిఓ) బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

తండ్రి తల్లిదండ్రులు వ్యవసాయ పంట పొలంతో పాటు పండు ఫలాలు అమ్ముకుంటూ ఉన్నత చదువులు చదివించడానికి ఎంతో కష్టపడ్డారని ఐదు కిలోమీటర్ల మేర సరైన రహదారులు లేకున్నా బురద రోడ్లపైనే కాలి నడకన వెళ్లి ఉన్నత విద్య పూర్తిచేశానని రాముల నాయక్ పేర్కొన్నారు. పరీక్ష ఫీజులు, ఇతర ఖర్చులకు డబ్బులు లేకపోతే దుకాణాలు, జ్యూస్ సెంటర్లలో ఇతర చోట్ల పనులు చేస్తూ పరీక్ష, ఇతర ఫీజులను కట్టుకునే వారమని వివరించారు. తండా జనాభా 700, 1996లో గుడి తాండలోనే మొట్టమొదటగా సక్రియ గోరీబాయిలకు చెందిన ఇద్దరు కుమారులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. తమను ఆదర్శంగా తీసుకొని తమ పిల్లలను సైతం ఉన్నత చదువులు చదివిస్తున్నారని ఎంపీడీవో రాములు నాయక్ వివరించారు. ప్రస్తుతం రాములు నాయక్ పెద్దన్న మోపాల్ ఇంచార్జ్ ఎంపీడీవోగా లింగం నాయక్ విధులు నిర్వహిస్తున్నారు. తన భార్యకు సైతం బీఈడీ చేయించారు. ఆమె ప్రస్తుతం సిరికొండ మండలంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు సైతం ఉన్నత చదువులు చదువుతున్నారు.

నూతన మండలంలో ఇబ్బందులను అధిగమిస్తు అభివృద్ధి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాలను ప్రకటించగా నూతనంగా ఏర్పడిన ఇందల్వాయి మండలాన్ని ఎన్నో ఇబ్బందులు ఉన్న ప్రజాప్రతినిధులు అధికారుల సహాయ సహకారంతో ఇబ్బందులను అధిగమిస్తూ గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారు. ఇందల్ వాయి మండలాన్ని నిజామాబాద్ జిల్లాలోని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనులను పూర్తి చేయించడంలో కృషి చేస్తున్నారు. మండలానికి హరితహారం, ఉపాధి హామీలో ముందు వరసలో ఉంచడానికి పనులు చేయిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. అప్పటి కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రం సొంతం చేసుకున్నారు.



తన భార్యతో ఎంపీడీవో రాములు నాయక్

కార్యాలయానికి పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలను కొనసాగిస్తూ తమ చేతుల్లో ఉన్న వాటికి అప్పటికప్పుడే పరిష్కారం చూపుతూ ఇబ్బందులు కలగకుండా తన వంతు సహాయ సహకారాలను అందజేస్తు పలువురి మన్ననలను పొందుతున్నారు.



రాములు నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



అప్పటి కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డు అందుకుంటున్న రాములునాయక్

15న జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నెహ్రూ యువ కేంద్రం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న పోటీలలో భాగంగా జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని నిజామాబాద్ నెహ్రు యువ కేంద్ర జిల్లా యోజన అధికారిని శైలి బెల్లాల్ సోమవారం తెలిపారు. .అందులో భాగంగా ఈ నెల 15న ఉదయం 11 గం లకి సుభాష్ నగర్ లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. నేటి ప్రపంచానికి గాంధేయవాద ఆవశ్యకత"పై ఉపన్యాస పోటీ ఉంటుందని తెలిపారు. 18 - 29 సంవత్సరాల వయసువారు అర్హులని, ఉపన్యాసం కేవలం హిందీ లేదా ఇంగ్లీషు లో మాత్రమే ఉండాలని తెలిపారు. ఉపన్యాస నిడివి 3నిమిషాలకు మించకూడదని, ఈ జిల్లా పోటీలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయి లో గెలిచిన వారు అక్టోబర్ 2 జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొన దలచిన వారు ఈనెల 14 సాయంత్రం 5గం ల లోపు 9100435410 వాట్సాప్ ద్వారా తమ పేరు, వివరాలు పంపి నమోదు చేసుకోవాలని తెలిపారు. అవకాశాన్ని యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోడ్రన్ నగరం.. నిజామాబాద్

- మాడ్రన్ వైకుంఠధామాలు నిర్మాణాలు
- ఐటీ హబ్ ఏర్పాటు
- వైట్‌హౌస్‌లా మున్సిపల్ భవనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోడ్లకు ఇరువై పులా, డివైడర్ల మధ్యలో నాటిన మొక్కలు ఏపుగా పెరగడంతో పచ్చదనం సంతరించుకున్నది. సాయంత్రం 6గంటలు దాటిందంటే చాలు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో నగరం మెరుస్తు న్నది. సెంటర్ మీడియన్ తో పాటు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్ల వెలుగుల్లో ఇందూరు నగరం ధగధగమంటున్నది.

ఆఖరి మజిలీని కూడా గౌరవంగా నిర్వహించాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠధామాలను నిర్మిస్తు న్నది. నిజామాబాద్ నగరంలో రూ.20 కోట్ల నిధులతో వైకుంఠ ధామాలను ఆహ్లాద కరమైన వాతావరణంలో అందంగా తీర్చిదిద్దారు. ఆహ్లాద కర వాతావరణం, ఆధ్యాత్మి కత వెల్లివిరి సేలా తీర్చిదిద్దారు. నగరంలోని అర్సపల్లి, వర్ని రోడ్ , ప్రగతినగర్ లో నూతనంగా వైకుంఠధామాలు నిర్మిస్తు అర్సపల్లి, దుబ్బ, వర్ని రోడ్డు లోగల మోడ్రన్ వైకుంఠ దామాలను మంత్రి కేటీఆర్ గతనెల 9న అట్టహాసంగా ప్రారంభించారు.



నూతన మున్సిపల్ కార్యాలయ భవనం

ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించాలనే మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్సీ కవిత లక్ష్యం మేరకు నిజామాబాద్ నగరంలో రూ 50 కోట్ల తో ఐటీ హబ్ ను ఏర్పాటు చేశారు, నగరంలోని ధర్నాచౌక్ వద్ద పాత మున్సిపల్ కార్యాలయం పక్కన వెయ్యి గజాల స్థలంలో రూ. 7 కోట్లతో నగరపాలక సంస్థ భవనం నిర్మించారు. అత్యాధు నిక హంగులతో, అన్నివసతులతో కూడిన భవనం చూస్తే అచ్చం వైట్ హౌస్‌ను తలపిస్తున్నది.



మినీ ట్యాంక్ బండ్‌గా మార్చిన రఘునాథ చెరువు



ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన వైకుంఠధామం

నృత్యంలో రాణిస్తూ.. ప్రదర్శనలతో అలరిస్తూ..


రాష్ట్రస్థాయిలో ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

ప్రతిరోజు పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారులు తల్లిదండ్రులు గురువుల ప్రోత్సాహంతో సాంప్రదాయ నృత్యాలపై ఆసక్తి చూపుతున్నారు. కూచిపూడి లాంటి సంప్రదాయ నృత్యం ఆసక్తితో నేర్చుకుంటున్నారు భిన్న రీతులను అన్వయిస్తూ భంగిమలు అవలీలగా అనుసరిస్తున్నారు. ప్రత్యేక సందర్భాలు, పర్వదినాలు గణతంత్ర, స్వతంత్ర దినోత్సవాల్లో ప్రదర్శనలు ఇస్తూ వీక్షకులను అలరిస్తున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రదర్శనలు ఇస్తూ ఉమ్మడి జిల్లాలకే పేరు తెస్తున్నారు.

నవతెలంగాణ-ఆర్మూర్

- కూచిపూడిలో రాణిస్తున్న చిన్నారులు
- తీర్చిదిద్దుతున్న భారతి నృత్యానికేతన్
- ప్రత్యేక సందర్భాలు, పర్వదినాలు, స్వాతంత్ర దినోత్సవాల్లో ప్రదర్శనలు
- ప్రముఖుల ప్రశంసలు

కూచిపూడిలో రాణిస్తున్న చిన్నారులు..

పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద గల భారతి నృత్యానికేతన్ నాట్య గురువు సరోజ సుధీర్ ప్రియదర్శిని 8 సంవత్సరాల నుండి నృత్యం నేర్పుతూ ఎందరో చిన్నారులను తీర్చిదిద్దుతుంది. 2019 సెప్టెంబర్ 14న తిరుపతిలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వరుని నృత్యాభిషేకంలో 222 నిమిషాల పాటు222 మంది నృత్య కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. అందులో చిన్నారులు సైతం తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇదే సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో నిర్వహించిన వికారి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు భారత్ ఆర్ట్స్ అకాడమీ 5 వార్షికోత్సవ వేడుకలలో చిన్నారుల ప్రదర్శనలతో ఉత్తమ ప్రతిభను కనబరిచారు.

ఓరుగల్లు బాలోత్సవంలో సైతం...

హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ఆడిటోరియంలో ఓరుగల్లు బాలోత్సవం రాష్ట్రస్థాయి నృత్య పోటీలు నిర్వహించగా భారతి నృత్యా నికేతన్ చిన్నారులు రాష్ట్రస్థాయిలో రెండు బహుమతులను కైవసం చేసుకున్నారు. క్లాసికల్ డాన్స్ విభాగంలో కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది కళాకారులు వివిధ కేటగిరీల్లో పోటీ పడగా రాష్ట్రస్థాయిలో నాలుగు బహుమతులు సాధించారు. గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం భాష సాంస్కృతిక శాఖ వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన నారీశక్తి కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచారు.

కూచిపూడిలో డిప్లమా పరీక్షలు..

14 సంవత్సరాలు నిండిన విద్యార్థులతో పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి సర్టిఫికెట్ ప్రాథమిక పరీక్ష రాయించడం జరుగుతుంది. డిప్లమా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా ముందుకు తీసుకెళుతుంది భారతీనృత్యానికేతన్.. ప్రముఖ నృత్య గురువు కళా కృష్ణ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ అడ్వైజర్ కె.వి రమణాచారి చేతుల మీదుగా హంపి ఆస్థాన నర్తకి అవార్డు అందుకున్నారు.

రాజకీయ, సినీ నటుల ప్రశంసలు..

రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయిలో స్వతంత్ర గణతంత్ర దినోత్సవాల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరిని అలరించి ప్రశంసలు పొందారు. సాంప్రదాయ నృత్యంతో చిన్నారుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని తద్వారా చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే అవకాశం ఉంటుందని భారతి నృత్యానికేతన్ నాట్య గురువు సరోజ ప్రియదర్శిని తెలిపారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న నాట్యగురువు

విదేశాలకు వస్తువులు పంపేందుకు డాక్ నిర్యాత్ కేంద్రాలు

- సహాయ పర్యవేక్షకురాలు యాపారు సురేఖ

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలకు సేవలను అందిస్తున్న భారత తపాలా శాఖ వినియోగదారు లకు మరింత చేరువకా నుంది అని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకురాలు యాపారు సురేఖ గురువారం తెలిపారు. తాజాగా విదేశాలకు వస్తువులను ఎగుమతి చేసే సంస్థలకు శుభవార్త చెప్పింది. తక్కువ ఖర్చుతో సులభంగా డాక్ నిర్యాత్ కేంద్రాల ద్వారా నిజామాబాద్, కామారెడ్డి పట్టణంలో విదేశాలకు వస్తువులను పంపించేందుకు ప్రత్యేకంగా డాక్ నిర్యాత్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇంపోర్ట్ , ఎక్స్‌పోర్ట్, లైసెన్స్, ఐఈసి కోడ్ కలిగిన సంస్థలు డీఎన్‌కే ద్వారా సులభంగా అతి తక్కువ ధరలో విదేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఫ్రీ హెూమ్ పిక్అప్‌తోపాటు అతి తక్కువ ధరలో పార్సల్ ప్యాకింగ్ యూనిట్ ద్వారా ప్యాక్ చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. భారత తపాలా శాఖ జాయింట్ పార్సెల్ ప్రొడక్ట్ పేరుతో రైల్వే బోర్డు ద్వారా పార్సెల్స్ డెలివరీ చేయనుంది. పార్సల్స్ పిక్ అప్ చేసుకుని బుకింగ్ చేసి రైల్వే ద్వారా సురక్షితంగా మెటల్ బాక్సెస్‌లో ట్రాన్స్‌పోర్ట్ చేసి డెలివరీ చేసే సౌకర్యం కూడా కలిగించనుందని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు తమ దగ్గరలోని పోస్ట్ ఆఫీసుని సంప్రదించాలని తెలిపారు.

కష్టపడింది.. కొలువు సాధించింది

- మొదటి ప్రయత్నంలోనే సివిల్ ఎస్ఐగా
- మిట్టపల్లి సుప్రియరెడ్డికి ఉద్యోగం
- కుటుంబీకుల ప్రోత్సాహం

నవతెలంగాణ-బాల్కొండ

కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఓ రైతు బిడ్డ నిరూపించింది. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అంకురిత దీక్షతో తన లక్ష్యాన్ని సాధించింది. ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాలలో సివిల్ ఎస్సైగా ఎంపికై ఒక సంవత్సరం పాటు తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ హైదరాబాద్ లో సివిల్ ఎస్సై ట్రైనింగ్ కు వెళ్తూ " నవ తెలంగాణ" తో మాట్లాడారు. మిట్టపల్లి సుప్రియ రెడ్డి.

బాల్కొండ మండలం వన్నెల్ (బి) గ్రామానికి చెందిన తండ్రి మిట్టపల్లి సంతోష్ రెడ్డి అమ్మ విజయ, తమ్ముడు రోహిత్, సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన మిట్టపల్లి సుప్రియ రెడ్డి ఇటీవల సివిల్ ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు. నాలుగో తరగతి వరకు ఊర్లోనే అరుణోదయ స్కూల్ లో చదివింది. తర్వాత 5 తరగతి నుండి 10 వ తరగతి వరకు ఆర్మూర్ జ్ఞానజ్యోతి స్కూల్, ఇంటర్ నుండి ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్‌లో పూర్తి చేసింది.

సివిల్స్‌కి కోచింగ్ తీసుకున్నా..

ఎం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశాను . ఎంఏ 2020లో కంప్లీట్ అయింది. ఆ తర్వాత గ్రూప్స్ నోటిఫికేషన్ వస్తది అని 2021 లో సివిల్స్ కి దిల్సుక్ నగర్ హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకున్నాను. 2022లో ఏప్రిల్ ఎస్సై జాబ్‌కి నోటిఫికేషన్ వచ్చింది. చాలా కష్టమైన ఎస్సై ఉద్యోగం కూడా. అని ఇది కూడా రాస్తే బాగుంటుంది అని రాశాను. ఫస్ట్ అటెంప్ట్ లోనే నేను సివిల్ ఎస్సై గా సెలెక్ట్ అయ్యాను.

నాన్న ప్రోత్సాహంతోనే..

ఈ ప్రిపరేషన్‌లో నన్ను ప్రోత్సహించింది నాన్నగారు .. మా ఇంట్లో కూడా నాకు అందరి సపోర్ట్ ఉండే. అమ్మ , నాన్న, తమ్ముడు అందరు నన్ను ఎంకరేజ్ చేశారు. ముఖ్యంగా మా నాన్న వెనుక ఉండి నన్ను చాలా ప్రోత్సహించారు. నీకు కచ్చితంగా ఎస్సై ఉద్యోగం వస్తుంది..నువ్వు ట్రై చెయ్ అని మా నాన్న పదే పదే చెప్పేవారు.

అమ్మాయిలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా చూడాలి

నేడు మన సమాజంలో మహిళలు అడుగడుగునా వివక్ష కొనసాగుతుంది ఇది నిజం, ఎందుకంటే ముఖ్యంగా ఎడ్యుకేషన్ లేకపోవడం అంటే అమ్మాయి కదా.. తన వల్ల ఏమవుతుంది తను చదువుకోలేదు.. జాబ్ చేయలేదు.. అన్న ఉద్దేశం ఉంటుంది. కాబట్టి మనం ఈ వివక్షను తీసేయాలి. ప్రతి కుటుంబంలో అమ్మాయిలకు అబ్బాయిలతో సమానంగా చదివించాలి. వాళ్ళు కూడా మగవారితో సమానంగా చదువుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చూసుకోవాలి.

విద్యార్థినులకు, మహిళలకు ఏసమస్య వచ్చినా పోలీసుల సహకారం తీసుకోవాలి



సుప్రియరెడ్డిని సన్మానిస్తున్న ఎస్ఐ, సిబ్బంది


తల్లిదండ్రులతో సుప్రియరెడ్డి

మనం ఈమధ్య చూస్తున్న పెద్ద సమస్య కాలేజ్లో విద్యార్థులపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, విద్యార్థినులే కాదు.. మహిళా ఉద్యోగినులు, గృహిణిలు, ఇలా ఈవ్ టీజింగ్ కి గురైన వాళ్ళు బయట చెప్పుకోకపోవడం చూస్తున్నాం. చిన్న ప్రాబ్లం వచ్చినా కూడా మనం పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ పోలీసు శాఖలో షీ టీమ్స్, ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా విద్యార్థినిలకు, మహిళలకు అందరికీ అవగాహన చేస్తున్నారు. కాబట్టి మనం భయపడాల్సిన అవసరం లేదు. చిన్న సమస్య వచ్చినా ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పండి. మన కోసమే చాలా మంది మహిళలు పోలీసు శాఖలో వస్తున్నారు. నోటిఫికేషన్‌లో వన్ థర్డ్ మహిళల కోసమే రిక్రూట్మెంట్ జరుగుతుంది. సో భయపడొద్దు . విద్యార్థినులకు మహిళలకు ఏ సమస్య వచ్చినా కూడా భయపడకుండా ధైర్యంగా పోలీసుల సహకారం తీసుకోవాలి.

నేరాల నియంత్రణకు కృషి

- సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నాం
- సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- నవతెలంగాణతో ఏసీపీ జగదీశ్ చందర్

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు పోలీస్‌శాఖ తరపున చర్యలు తీసుకుంటున్నట్టు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) జగదీశ్ చందర్ తెలిపారు. ముఖ్యంగా ఎక్కడికక్కడ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాభాగస్వామ్యంతో ఏర్పాటు చేయిస్తున్నామని, దీంతో నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

డ్రగ్స్, గంజాయి కట్టడి

అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా పెట్రోలింగ్ చేపడుతున్నాం. గంజాయి, డ్రగ్స్ రవాణాపై ప్రధానంగా దృష్టిసారించాం. తనిఖీలు, దాడులు చేసి నిందితులను అదుపులోకి తీసుకుంటున్నాం. ఎవరైనా గుట్టుగా గంజాయి విక్రయిస్తున్నట్టు తెలిస్తే.. ఆ సమాచారం పోలీసులకు తెలియజేయాలని. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం. రివార్డు సైతం అందజేస్తున్నాం. గంజాయి కేసులో పట్టుబడ్డ వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తున్నాం.

ప్రజా భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

నేరాల నియంత్రణలో దోపిడి దొంగతనాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం. అందుకే సీసీ కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రజా భాగస్వాంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నాం. నూతన భవనాలు కట్టేవారు సిసి కెమెరాలను పెట్టుకోవాలి. గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు సైతం ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాలు సురక్షితంగా ఉండాలంటే వాటి ఏర్పాటుకు ముందుకు రావాలి. కెమెరాల ఆధారంగా ఎక్కువ కేసులను ఛేదించే అవకాశం ఉంది. నిందితులను త్వరగా గుర్తించడానికి వీలవుతుంది.



ఏసీపీ జగదీశ్ చందర్

సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నాం

స్మార్ట్‌ఫోన్, సోషల్‌మీడియా విరిగిగా వినియోగస్తుండటంతో.. వీటిని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ వేదికల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. వాటి కట్టడికి ఎప్పటికప్పుడు సదస్సులు ఏర్పాటు చేసి, పోలీస్ కళా బృందతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అత్యాశకు వెళ్తే.. మోసపోయే ప్రమాదం ఉంది. కావున పరిచయం లేని వ్యక్తులకు బ్యాంక్ ఖాతాల విరాలతో పాటు ఓటీపీలు చెప్పొద్దు. నగదు ప్రైజ్ గెలిచినట్టు ఫోన్‌కు ఏమైనా లింకులు వస్తే ఓపెన్ చేయొద్దు. సైబర్ మోసాలకు గురికాకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నాం. సైబర్ మోసానికి గురవుతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి.

నకిలీ గల్ఫ్ ఏజెంట్లతో జాగ్రత్త

టీవిజన్ పరిధిలోని గల్ఫ్‌కు వెళ్లేవారు నకిలీ ఏజెంట్ల మాయ మాటలు నమ్మి మోసపోతున్నారు. ఏజెంట్ల మోసాలపై జాగ్రత్తగా ఉండాలి. వీసా ఇచ్చినప్పుడు వర్క్ వీసానా, లేక విజిట్ వీసా అని ముందుగానే నిర్ధారించుకోవాలి. డివిజన్ పరిధిలోని పేకాట రాయుళ్లపై ఉక్కు పాదం మోపుతున్నామని తెలిపారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణకై ప్రతి ఒక్కరూ సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, త్రిబుల్ రైటింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, హెల్మెట్ ధరించాలని సూచించారు.

సమగ్ర మహిళా కార్యక్రమం విజయవంతం చేయండి

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నుంచి సమగ్ర మహిళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మండల వైద్యాధికారి హిమబిందు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు సమగ్ర మహిళ ఆరోగ్య పథకం రూపొందించబడిందన్నారు. దీని ద్వారా స్కానింగ్ వైద్య పరీక్షలు వ్యాధి నిర్ధారణ చికిత్స, మందులు పంపిణీ చేస్తామన్నారు. మహిళలందరికీ వర్తిస్తుందని 8రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయన్నారు. డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్కానింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, కుటుంబ నియంత్రణ, రుతు స్రావ సమస్యలు, లైంగిక వ్యాధుల నిర్వాహణ, మోనోపాజ్ నిర్వహణ, శరీర బరువు నిర్వాహణ చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

నేడు ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పర్యటన

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని శివాయిపల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పాఠశాల అదనపు గదుల ప్రారంభోత్సవంతో పాటు వివిధ అభివద్ధి పనులను ప్రారంభిస్తున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్కాజి బల్వంతరావు, గ్రామ సర్పంచ్ విట్టల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు పేర్కొన్నారు.

13న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గేమ్స్ ఆర్చరీ ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 13న దోమకొండ గడికోటలో ఉమ్మడి నిజామాబాద్ అంతర పాఠశాలల జిల్లా అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికల స్కూల్ గేమ్స్ ఆర్చరీ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె సంగీతరావు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు నరసింహారెడ్డి పిడి ఉదయం 10 గంటలకు బోనఫైడ్ సర్టిఫికెట్ మరియు కిట్ తో రిపోర్ట్ చేయగలరు. వివరాలకు చరవాణి 9701502241 సంప్రదించగలరు

టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల 15న నిర్వహించనున్న టెట్ - 2023 (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి అధికారులను ఆదేశించారు. టెట్ రాత పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్మెంటల్ అధికారులకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో, సాఫీగా పరీక్ష నిర్వహించాలని, నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సూచించారు.

ఉదయం 9:30 గంటల నుండి 12:00 గంటల వరకు మొదటి సెషన్ లో జరిగే పేపర్-1 పరీక్షకు జిల్లాలో 15,263 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే, రెండవ సెషన్ లో మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పేపర్-2 పరీక్షకు 11,573 హాజరు కానుండగా, 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో గదిలో 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్న పత్రాల బుక్ లెట్, ఓ.ఎం.ఆర్ షీట్ల పంపిణీ, హాజరు సేకరణ, అభ్యర్థుల నిర్ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. మొదటి సెషన్ కు సంబంధించి ఉదయం 9.00 గంటల్లోపు, రెండవ సెషన్ కు సంబంధించి మధ్యాహ్నం 2.00 గంటల్లోపు అభ్యర్థులు పరీక్షా కేంద్రాలోకి చేరుకోవాలని సూచించారు. సెల్ ఫోన్, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున వాటిని వెంట తెచ్చుకోవద్దని సూచించారు.

ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, సరిపడా వెలుతురు, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. టెట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ : 9030282993 ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీ.ఐ.ఈ.ఓ రఘురాజ్, పరీక్షల నియంత్రణ విభాగం సహాయ కమిషనర్ విజయ భాస్కర్, డిపార్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణకు చర్యలు

- అర్బన్‌ఫారెస్ట్‌ను మరింత అభివృద్ధి చేస్తాం
- ఆర్మూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి టి శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి టి శ్రీనివాస్ తెలిపారు. అటవీ సంపద పెంచేందుకు గాను హరితహారంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో విరివిగా మొక్కలు నాటుతూ సంరక్షిస్తున్నామని తెలిపారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

అటవీ శాఖతో ప్రజలను మమేకం చేసేందుకు పట్టణ ప్రాంతాల శివారులో అర్బన్‌పార్క్‌లు రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తుంది. ముఖ్యంగా చిన్నాపూర్ ఫారెస్ట్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నాం. జిల్లా ప్రజలకు



ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్

ఆహ్లాదవాతావరణం కల్పించడంతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నాం.

రేంజి పరిధిలోని నందిపేట్, మాక్లూర్, వేల్పూర్, బాల్కొండ ముప్కాల్, ఆర్మూర్ మెండోరా లతో పాటు నూతన ఆలూరు, డొంకేశ్వర్ మండలాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రజలు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి. పర్యావరణ పరిరక్షణకు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటాలి. జిల్లాకు చెందిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి హయాంలో అటవీశాఖ అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

అటవీ శాఖ ఆధ్వర్యంలో రేంజి పరిధిలో ఒక లక్ష 65 వేల మొక్కలను నాటే టార్గెట్‌ను పూర్తిచేశాం. రేంజి పరిధిలో 35,49,400 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉన్నట్లు తెలిపారు. పట్టణంలోని టింబర్ డిపో యజమానులు, సామిల్ వాళ్లు టేకు కలపా పర్మిట్ ప్రకారంగా అమ్మాలని, అక్రమంగా కలపను రవాణా చేసిన పర్మిట్లు లేకుండా కలపను తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఓటరు నమోదును వేగవంతంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఓటరు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సీ.ఈ.ఓ వికాస్ రాజ్ సోమవారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కొరకు ఓటర్ నమోదు ప్రక్రియను తప్పిదాలకు ఆస్కారం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, గత ఎన్నికలలో తక్కువ పోలింగ్ శాతం నమోదైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, ఈసారి ఓటర్లకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా, 100% పోలింగ్ నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసిన వివరాలు, బి ఎల్ ఓల దగ్గర ఉన్న ఓటర్ల జాబితా తప్పనిసరిగా సరిపోల్చుకుని పరిశీలించాలని, ప్రత్యేక శిబిరాల ద్వారా ఎంత శాతం ఓటర్ నమోదు చేశారు, వాటికి సంబంధించిన వివరాలు అన్నీ డాటాలో పొందుపరచాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న పీవీటిజి ఓటర్లు, ఆదివాసి గిరిజనులకు సంబంధించిన ఓటర్లు, సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్స్ అందరిని గుర్తించి కేటగిరీల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, 18 నుండి 19 సంవత్సరాలు వయస్సు కలిగిన యువ ఓటర్ల పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఈసారి జరగబోయే ఎలక్షన్లలో ప్రతి పోలింగ్ స్టేషన్లో 100% పోలింగ్ అయ్యేలా చూడాలని, ప్రతి పోలింగ్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

ముఖ్యంగా వికలాంగులు, 80 సంవత్సరాలు నిండిన వారు, సెక్స్ వర్కర్ల వివరాలు వెబ్సైట్లో నమోదు చేసి తప్పనిసరిగా మార్కింగ్ వేయాలని, కాలేజీ మరియు పాఠశాలల్లో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి, బి ఎల్ ఓ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ తప్పనిసరిగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పి ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, సంబంధిత ఈఆర్ఓలు,ఎఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.









పేద కుటుంబంలో పుట్టి..

అంచెలంచెలుగా ఎదిగి..

'సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది.' అని నమ్మిన ఓ ప్రధానోపాధ్యాయుడు.. విద్యార్థుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. పేద కుటుంబంలో పుట్టి.. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి.. తనకు తోచిన సేవలు చేస్తూ తద్వారా ఎన్నో ప్రశంసాపత్రాలు, అవార్డులు అందుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాలకు వసతుల కల్పనలోనూ, బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడంతోనూ అనేక కృషి చేస్తున్నాడు. ఆయనే కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయులు మార బాల్‌రెడ్డి.

ఆదర్శంగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయుడు

- విద్యా ప్రమాణాలు పెంచుతున్న నిత్య చైతన్య శీలి
- 20కి పైగా ప్రశంసలు, అవార్డులు ఆయన సొంతం



అప్పటి కలెక్టర్ చేతులమీదుగా సన్మానం పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు

నవతెలంగాణ-లింగంపేట్

మార బాల్‌రెడ్డి కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ఓ మారుమూల గ్రామమైన తిర్మన్‌పల్లిలో నిరుపేద వ్యవసాయ కుటుంబంలో మార మల్లవ్వ సాయన్న దంపతులకు జన్మించాడు. బాల్‌రెడ్డి 5 సంవత్సరాల వయస్సులో ఉండగా తండ్రి సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో పడింది. ఉన్న ఎద్దులను, వ్యవసాయ పరికరాలను అమ్మి అప్పులు చెల్లించి వ్యవసాయ కూలిగా మారి తన తల్లి కుటుంబాన్ని పోషించింది. బాల్‌రెడ్డి తన స్వగ్రామమైన తిర్మన్‌పల్లిలో మూడవ తరగతి వరకు చదివాడు. ఆ గ్రామంలో అదే పెద్ద తరగతి. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కాలినడకన వెళ్లి చదివాడు. ఎప్పుడు తరగతిలో మొదటి స్థానంలో వచ్చేవాడు. ఆర్థిక కారణాలతో పదవ తరగతి తరువాత చదువు ఆపేసి వ్యవసాయ పనులకు తోడుగా ఉండాలని తల్లి కోరుకుంది. ఆయన గురువు గణిత ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి వాళ్ళ ఇంటికి వెళ్ళి ఉన్నత విద్యాభ్యాసం చేసేలా ఆయన తల్లిని ఒప్పించాడు. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాలకు చిన్న వయసులోనే పని ప్రారంభించాడు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తల్లికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం తిర్మన్‌పల్లిలో ఉదయం ఐదు గంటల నుండి ఎనిమిది గంటల వరకు నెలకు ఒక వంద యాభై రూపాయల వేతనంతో పనిచేసేవారు. పని ముగిసిన వెంటనే ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉప్పల్‌వాయి రైల్వే స్టేషన్‌కు కాలినడకన వెళ్ళి రైల్లో ప్రయాణం చేసి కామారెడ్డిలోని ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించాడు. సొంతంగా సంపాదించిన డబ్బులతో పుస్తకాలు, దుస్తులు, నిత్యావసర వస్తువులు కొనుక్కునేవారు. ఈ విధంగా డిగ్రీ పూర్తి చేశారు. తిర్మన్‌పల్లి గ్రామం నుండి డిగ్రీ చేసిన మూడో వ్యక్తిగా గుర్తింపు పొందాడు. ఖర్చులు పెరిగిపోయి వేతనం సరిపోకపోవడంతో తనకు ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో చేరాలనుకున్నాడు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నడుపబడుతున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలలో సేవలు అందించదలచుకుని రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపికై భాగ్యనగరంలో ఆచార్య ప్రశిక్షణా వర్గలో పాల్గొని విజయవంతంగా పూర్తిచేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న మక్కువతో మొదటగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ పెద్ద శంకరంపేట్ లో నెలకు ఆరు వందల గౌరవ వేతనంతో పనిచేయడం మొదలు పెట్టారు. రెండు సంవత్సరాలు శంకరంపేట్‌లో, ఒక సంవత్సరం జోగిపేటలో పనిచేసి పదోన్నతితో కామారెడ్డి జిల్లాలోని లింగంపేట్ శిశుమందిర్‌కు ప్రధానాచార్యులుగా వచ్చారు. అప్పటి ఎంపీ ఆలే నరేంద్ర ఎంపీ అభివృద్ధి నిధులతో పాటు, దాతల సహకారంతో పాఠశాల భవనం నిర్మించాడు. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఆశయంతో 2001లో డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి లింగంపేట్ మండలంలోని నల్లమడుగు చిన్న తండాను ఎంపిక చేసుకున్నాడు. ఆ తండాలో అప్పటికి పాఠశాల లేదు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పూరి గుడిసె నిర్మాణం చేయించాడు. పూరి గుడిసెలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నాడని తెలుసుకున్న నిజామాబాద్ డైట్ సీనియర్ లెక్చరర్ సత్యనారాయణ పరిశీలనకు వచ్చి, అదే సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రశంసాపత్రం ఇచ్చేలా మండల అభివృద్ధి అధికారికి సూచించాడు. మొదటి సంవత్సరంలోనే తొలి ప్రశాంసాపత్రం అందుకున్నాడు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు బాలసభలు నిర్వహించాడు. మిషన్ ఎథికల్ ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో నీతి కథల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించారు. టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ మేళాలో వీరి విద్యార్థులు పాల్గొని ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. తన స్వగ్రామమైన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో ప్రతి ఏటా పదవ తరగతి ఇంటర్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు జ్ఞాపికలు అందజేస్తున్నారు. ఇవే కాక విద్యార్థుల కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

అందుకున్న అవార్డులు, పొందిన పురస్కారాలు..

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2019ని శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు చేతుల మీదుగా అందుకున్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని ఐటాప్ అవార్డును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ చేతుల మీదుగా అందుకున్నారు. ఆచార్య జయశంకర్ రాష్ట్రస్థాయి అవార్డును అప్పటి ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఆట జాతీయ అవార్డు 2017ను మహారాష్ట్ర అడిషనల్ డీజీపీ, మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా భద్రాచలంలో అందుకున్నారు. విద్యాజ్యోతి రత్న అవార్డు 2018ను కంకణాల జ్యోతి రాణి చారిటబుల్ ట్రస్ట్ వరంగల్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో అందుకున్నారు. గిరిజన తండాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినందుకు ఉద్యోగ సోపానం పక్షపత్రిక వారి క్లాస్‌మేట్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని చుక్కారామయ్య చేతుల మీదుగా అందుకున్నారు. మెదక్ జిల్లాలోని ఏడుపాయలలో మల్లినాథ సూరి కళాపీఠం చూపిన ప్రతిభలకు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. 2012లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంచే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. ఇవేకాక మరెన్నో అవార్డులను అందుకుని ఆదర్శంగా నిలుస్తున్నాడు ఉపాధ్యాయుడు మార బాల్‌రెడ్డి.

పేదరికం విద్యకు అడ్డురాదు



పేదరికం విద్యకు అడ్డు రాదు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి. అప్పుడే అనుకున్న స్థాయిలో ఉంటారు. నేను చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డులు, ప్రశంసపత్రాలు రావడం ఆనందంగా ఉంది. పేదరికంతో బాధపడుతున్న విద్యార్థులకు అండగా ఉంటున్నాను.

– మారా బాల్‌రెడ్డి, ఉపాధ్యాయుడు

అలసటలేని ప్రయాణం

- కొత్త రోడ్లతో ప్రయాణికుల హర్షం

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంజూరి చేసిన నిధులతో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ నూతన రహదారుల నిర్మాణానికి కృషి చేశారు. బోధన్ మండలం బెల్లాల్, హంగర్గ, కుమ్మన్‌పల్లి, మంధర్న గ్రామాలకు గతంలో కొత్త రహదారుల నిర్మాణం చేపట్టారు. దాంతో గతంలో గుంతలతో ఇబ్బందులు పడిన ప్రయాణికులు ప్రస్తుతం కొత్త రోడ్లతో హర్షం వ్యక్తం చేస్తూ దూసుకుపోతున్నారు. అలాగే బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సైతం కొత్త రహదారులు రూపుదిద్దుకున్నాయి.

పచ్చని వృక్షాలతో స్వాగతం..

ప్రభుత్వం హరితహారంలో భాగంగా రహదారుల కిరువైపులా హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. దాంతో మొక్కలు నేడు ఏపుగా పెరిగి మహావృక్షాలుగా ఎదిగాయి. రహదారులకిరువైపులా పెరిగిన వృక్షాలతో ప్రయాణికులకు పచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతున్నట్లు కనిపిస్తున్నాయి. అమ్దాపూర్ నుంచి రాజీవ్‌నగర్ తాండ, రాజన్న చౌరస్తా నుంచి బండారుపల్లి శివారు వరకు, ఖాజాపూర్ నుంచి మందర్న వరకు సాలంపాడ్, కుమ్మన్‌పల్లి గ్రామాల సమీపంలో వృక్షాలు రహదారులకు పచ్చదనంతో అలరిస్తున్నాయి.



గుంతలులేని అమ్దాపూర్ రహదారి

ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్‌లో డ్రైవింగ్ లైసెన్స్‌లను ఆర్టీవో యశ్వంత్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ సహాయ సహకారాలతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో దరఖాస్తు చేసుకున్న యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు లోకం శ్రీనివాస్, రవిశంకర్ గౌడ్, ప్రవీణ్ జాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపథ్‌కు ఎంపికైన భూంపల్లి యువకుడు

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన యువకుడు అగ్నిపథ్‌కు ఎంపికయ్యాడు. రైతు కుటుంబానికి చెందిన ఈదులయ సవిత రమేష్ దంపతులకు కుమారుడు రితీష్ అగ్నిపథ్‌కు ఎంపికయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రితీష్ ఎంపిక తమ గ్రామానికి గర్వకారణమని, గ్రామ యువకులు రితీష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

c m y k

ఆహ్లాదపరుస్తున్న.. గాంధీపార్క్

సేదదీరుతున్న ఎందరో ప్రజలు

- అభివృద్ధి లేకున్నా.. గాంధీపార్క్‌ను మరవని జనం

బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల గాంధీపార్క్ ఎందరినో అక్కున చేర్చుకుంటూ ఆహ్లాదపరుస్తోంది. పచ్చిక బయళ్లతో, పచ్చని మొక్కలతో అలరిస్తుంది. వివిధ గ్రామాల నుంచి వచ్చే జనం సేదదీరడానికి గాంధీపార్క్‌ను ఆశ్రయిస్తున్నారు.





పిల్లల ఆట పరికరాలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణానికి సమీప ప్రాంతాల నుంచి ప్రజలు వారి పనుల నిమిత్తం రోజు ఎందరో రాకపోకలు సాగిస్తుంటారు. పనులు పూర్తయ్యే వరకు గాంధీపార్క్‌లో విశ్రాంతి తీసుకోడానికి వస్తుంటారు.

అందరి బాధలకు ఇదే వేదిక..



గాంధీపార్క్ ప్రజలకు సేదదీరే పార్క్‌లాగే కాకుండా కుటుంబ కలహాల పరిష్కార వేదికగా ఇది పనికివస్తుందనడంలో సందేహం లేదు. కుటుంబ కలహాలతో విసిగి వచ్చే వారికి ఈ పార్క్ అక్కున చేర్చుకుని విశ్రాంతి ఇస్తుంది. ఇప్పటి వరకు ఎందరో బాధితులు ఈ పార్కులో పెద్దల సూచనలతో సమస్య పరిష్కారం చేసుకుని తిరిగివెళ్లిన సంధర్బాలు ఉన్నాయని పలువురు పేర్కొన్నారు.

అలాగే కళాశాల విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పోటీ పరీక్షల కోసం చదువుకోడానికి సైతం ఈ పార్క్‌నే ఎంచుకుంటారు. ఏదేమైనా బోధన్ గాంధీపార్క్ అంటే అందరికీ ఉపయోగపడే పార్క్‌గా పేరు గాంచింది. దీనిని మరింత అభివృద్ధి చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని పట్టణ వాసులు కోరుతున్నారు.



ఆహ్లాదకరంగా పార్కు

అటవీ పరిరక్షణకు కృషి

- ఆర్మూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ భవానీ శంకర్

పరుగెత్తే నీటిని నడిచేటట్టు.. నడిచే నీటిని ఇంకేటట్టు చర్యలు తీసుకుంటున్నామని.. అలాగే అటవీ విస్తీర్ణం తక్కువ గల ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటి తద్వారా పర్యవరణాన్ని కాపాడుతున్నామని, అటవీ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆర్మూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ భవానీ శంకర్ తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.



నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలో 14 మండలాలున్నాయన్నారు. అందులో అధికంగా సిరికొండ, కమ్మర్‌పల్లి మండలాల పరిధిలో అధికంగా అటవీ విస్తీర్ణం ఉందని చెప్పారు. ఇక అటవీ విస్తీర్ణం పెంచడం కోసం ప్రతీ అధికారి, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. అందులో భాగంగా అటవీ బౌండరీని సంరక్షిస్తున్నామని తెలిపారు. కందకాలు తవ్వి.. కందకం గట్ల వద్ద మొక్కలు నాటుతున్నామని చెప్పారు. తక్కువ అటవీ విస్తీర్ణం ఉన్న స్థలం వద్ద అధికంగా మొక్కలు నాటుతున్నామని వివరించారు.

ఈ సంవత్సరం లక్షా 67వేలు మొక్కలు నాటడం లక్ష్యం కాగా.. 90 శాతం మొక్కలు నాటడం పూర్తయ్యిందని, త్వరలోనే మిగతా మొక్కలు నాటుతామన్నారు. జంతువుల కోసం ప్రత్యేకంగా రావి, మర్రి, జువ్వి, నేరేడు, వెలగ, చింత, ఉసిరి, మారెడు నాటుతున్నామని తెలిపారు. ఇటీవలే ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చనలో భాగంగా వంద మొక్కలు నాటినట్టు తెలిపారు. అటవీ శాఖ పరిధిలోని నర్సరీల్లో మీటర్నర ఎత్తు వరకు మొక్కలను పెంచి అటవీలో నాటుతున్నామని, దీంతో నాటిన ప్రతిమొక్క చక్కగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇక నాళాల వద్ద వెదురు మొక్కలను నాటుతున్నామని, ఇతర స్థలాల్లో ఆ ప్రాంతాలకనుగుణంగా ఆయా మొక్కలను నాటి పెంచుతున్నామని చెప్పారు. ఆర్మూర్ అటవీ పరిధిలో టింబర్ డిపోలు 24 ఉన్నాయని, సంబంధిత నిర్వాహకులు లైసెన్సులను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.

ఆహ్లాదంగా అర్బన్ పార్క్..

అర్బన్‌పార్క్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్మూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ భవానీ శంకర్ తెలిపారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. హైవే పక్కనే ఉన్న ఈ అర్బన్‌పార్క్‌కు ఎవరైనా రావొచ్చని తెలిపారు. పార్కులో అన్నీ ఏర్పాట్లు చేశామని, పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దామని వివరించారు.

కూరగాయల సాగే.. జీవనోపాధి

- ఏండ్ల నుంచి పండిస్తున్న రెంజల్ రైతులు
- ఆసక్తి చూపుతున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలంలోని రైతులు ఏండ్ల నుంచి కూరగాయలు సాగుచేస్తున్నారు. కూరగాయల సాగునే వారు జీవనోపాధిగా ఎంచుకుని లాభాలు గడిస్తున్నారు.

మండలంలోని నీలా, పేపర్‌మిల్, కందకుర్తి, బొర్గం, తాడ్‌బిలోలి గ్రామాలలో కూరగాయల సాగును సుమారు 200 ఎకరాలలో వందల మంది రైతులు సాగు చేస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి కొన్ని రైతు కుటుంబాలు కేవలం కూరగాయల సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కూరగాయాల పంట చేతికి వచ్చాక మార్కెట్‌లో పంటను విక్రయిస్తారు. ధరలను బట్టి లాభనష్టాలు వస్తాయని రైతులు చెబుతున్నారు. కూరగాయల సాగులో అంతర్ పంటగా మునగ చెట్లను పెంచుతున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఇటీవల కురిసిన వర్షాలకు ఆకుకూరలు కొంత మేర దెబ్బతిన్నాయని, కానీ.. వంకాయ, బెండకాయ, టమోటా, బీరకాయ, కాకరకాయ తదితర పంటలు ఆశాజనకంగానే ఉన్నాయని రైతులు చెబుతున్నారు. అలాగే పలువురు రైతులు మిర్చి పంటను సైతం సాగుచేశారు. ప్రస్తుతం పంట ఏపుగా పెరిగి ఆశాజనకంగానే ఉందని అంటున్నారు. నిత్యం కూరగాయల పంట సాగుపై ప్రత్యేక దృష్టిని సారించి చీడపీడల నివారణకు సస్యరక్షణ మందులను వాడుతూ.. లాభాలు పొందుతున్నామని వారు చెబుతున్నారు. చేతికి వచ్చిన పంటను బోధన్ పట్టణానికి వెళ్లిన వ్యాపారులకు విక్రయిస్తున్నామని రైతులు అంటున్నారు.



పాలకూర పంట సాగు

కూరగాయల సాగే మేలు..



ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ఆకుకూరల కంటే కాయగూరలపైనే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఇటీవల కురిసిన వర్షాలకు ఆకుకూరలు దెబ్బతిన్నాయి. మార్కెట్‌లో కాయగూరల ధరలు ఆశాజనకంగా ఉండడం వల్లనే తాము నిరంతరం కూరగాయల సాగుపైనే దృష్టి సారిస్తున్నాం.

– సంజీవ్, రైతు, నీల

ఆటలాడేందుకు సిద్ధం

- బెల్లాల్ క్రీడా ప్రాంగణం

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను తయారు చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణాలను మంజూరు చేసింది. బోధన్ ఉమ్మడి మండలంలో గల 38 గ్రామాలలో, బోధన్ పట్టణంలోని ఆయా కాలనీలో ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా క్రీడాకారుల సౌకర్యార్థం వారికి కావలసిన క్రీడ పరికరాలను బిగించి సిద్ధం చేసింది.



సిద్ధంగా ఉన్న బెల్లాల్ క్రీడా ప్రాంగణం

ఇంచార్జి సర్పంచ్ కృషితో..

బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉంది. ఇన్చార్జి సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణం కోసం రహదారి పక్కన గల స్థలాన్ని ఎంపికచేసి దానిని చదును చేసి గుంతలు లేకుండా మొరం వేసి అందులో క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా పరికాలను బిగించారు. దాంతో బెల్లాల్ క్రీడా ప్రాంగణం మండలంలోనే నెంబర్ వన్ క్రీడ ప్రాంగణంగా తయారయింది. క్రీడా ప్రాణం చుట్టూ పశువులు రాకుండా కంచి వేయడంతో క్రీడాకారులకు అది మరింత సౌకర్యవంతంగా తయారయింది. కావున గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్లాలి గ్రామ సర్పంచ్ రమావత్ రాజు పేర్కొన్నారు.

పదవులు కాదు.. చేసిన పనులే శాశ్వతం

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పదవులు శాశ్వతం కాదని, పదవీ కాలంలో చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయని రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హాజీపూర్, సంగెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. హాజీపూర్, సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో అనేక పదవులు చేపట్టానన్నారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో గతంలో ఎన్నడూ లేని సంతృప్తి కేసీఆర్ హయాంలో కలిగిందన్నారు. పూర్వ కాలంలో రాజులు వ్యవసాయం కోసం చెరువులు తవ్వించారు, లోకం మంచి మార్గం లో నడిచేందుకు దేవాలయాలు నిర్మించారని అన్నారు. ఇప్పుడు కేసీఆర్ పాలనలో కూడా సాగునీటి వనరులను అభివృద్ధి చేయడం, దేవాలయాల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం సెప్టెంబర్ 12, 2023 www.navatelangana.com

అటవీ అమరవీరుల సంస్మరణ



నివాళి అర్పిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని అటవీ రేంజ్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమ్మర్ పల్లి అటవీ రేంజ్ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతున్నామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను ప్రాణంగా పెట్టి ప్రభుత్వ అటవీ సంపదలను కాపాడడంలో అసువులు బాసిన తెలంగాణ రాష్ట్రంలోని 23 మంది అటవీ అమరవీరులను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో అమరులైన అటవీ క్షేత్రాధికారి గంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఉప అటవీ క్షేత్రాధికారులు మహేందర్, దేవదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పలు వార్డులలో హరితహారం



మొక్కలు నాటిస్తున్న కౌన్సిలర్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జిరాయత్ నగర్, సంతోష్ నగర్ లలో కౌన్సిలర్ సంగీత ఖాందేష్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ ,బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షురాలు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబెర్ సంగీతా ఖాందేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆర్మూర్ ప్రాంతమంతా పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అందులో భాగంగా హరిత హారం అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఖాందేష్ సత్యం , మున్సిపల్ సిబ్బంది సురేష్, స్థానిక నాయకులు ప్రశాంత్, నరేశ్, భూమేష్ , ఆర్ పి మమత సమాఖ్య అధ్యక్షురాలు గోదావరి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై దమనకాండ

- రాజ్యాంగ బద్ధంగా సమ్మె చేస్తే.. పొట్టకొట్టే చర్యలా..?
- డిమాండ్లు పరిష్కరించకపోగా.. సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్రలు
- తాళాలు పగులగొట్టి అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచిన అధికారులు
- పలుచోట్ల ముందస్తు అరెస్టు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమ్మె షురూ



నిజామాబాద్‌లో ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు



కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల ధర్నా, నినాదాలు

నవతెలంగాణ-విలేకరులబృందం

ఏండ్లుగా పని చేస్తున్నా కనీసం వేతనం కల్పించడం లేదని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి, రిటైర్‌మెంట్ అయ్యాక వేతనంలో సగం పెన్షన్ చెల్లించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు.. సమ్మె బాట పట్టారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సోమవారం నిరసనలు చేపట్టారు. అయితే అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నానికి ప్రభుత్వం వారిపై దమనకాండ ప్రయోగిస్తుంది. జీపీ కార్యదర్శులతో అంగన్‌వాడీ సెంటర్‌లను తెరిపించింది. కొన్ని చోట్ల తాళాలు పగులగొట్టి మరీ సెంటర్‌లను తెరిచే ప్రయత్నం చేయగా.. సీఐటీయూ నాయకులు అడ్డుకున్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసే బదులు.. వారి డిమాండ్‌లు పరిష్కరంపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



వర్నిలో అంగన్‌వాడీ కేంద్రం తాళం పగులగొట్టేందుకు యత్నం.. అడ్డుకున్న సీఐటీయూ

సిగ్గుమాలిన చర్య

కామారెడ్డి : అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు దొంగతనంగా పడగొలగొట్టడం చిగ్గు మాలిన చర్య అని సీఐటీయూ కామారెడ్డి జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ జిల్లా కన్వీనర్ మండిపడ్డారు. అధికారుల పైన పోలీసులు దొంగతనం కేసు నమోదు చేయాలని, అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురి చేయడం బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. అధికారులు అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి దొంగతనంగా సెంటర్లో చోరబడుతున్నారు. ఇప్పటికైనా వీళ్ల అరాచకం ఆగడాలు ఆగకపోతే ప్రత్యేకంగా అధికారుల పైననే అంగన్‌వాడీలను ఐక్యం చేసి పోరాటం చేస్తాం. ఇప్పటికైనా ఇటువంటి దుర్మార్గ పాల్పడకుండా ఉంటారని ఆశిస్తున్నాం. రాజ్యాంగబద్ధకంగా 20 రోజుల ముందు మంత్రుల నుంచి రాష్ట్ర కమిషనర్లకు, తహసీల్దార్‌లకు, సీడీపీవోలకు సమ్మె నోటీసు ఇచ్చి అంగన్‌వాడీలు సమ్మెకు దిగినట్టు తెలిపారు. వారి సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపు చర్యలు మానుకోవాలని, వీలైతే వారికి సహాయం చేయాలి కానీ వారి పొట్ట పొట్ట కొట్టే పనులు చేయొద్దని అన్నారు. అంగన్‌వాడీలుగా పని చేసి సెంటర్ నుండి గాని సిడిపిఓలో అధికారులుగా ప్రమోషన్ల మీద పోయినవారే.. గతాన్ని మరిచి వీరి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీలను పర్మెంట్ చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ పెంచాలని ఇతరాత్ర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు రాజనర్సు మాట్లాడుతూ 20 రోజులుగా సమ్మె నోటీసులు ఇస్తే.. మంత్రి చర్చలకు పిలిచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 3 లక్షలు ఆయాలకు లక్ష 50 ఇస్తామని చర్చల్లో చెప్పి.. మూడు నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని, కానీ ఇప్పటికీ పరిష్కరించలేదని తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టంచేశారు. సమ్మెలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వి కల్పన, కార్యదర్శి సునంద, యాదమ్మ లక్ష్మి, ఇంద్ర, జరీనా, సుకన్య, లలిత, భాగ్య అనురాధ, రాణి, కవిత, సుజాత, వినబాయ్, సంతోషి, అరుణ, సురేఖ, సిద్దమ్మ, స్వరూప రాధ కామారెడ్డి ప్రాజెక్టు పరిధిలోని సుమారు వేయి మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

తాళాలు పగులగొట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాం

కంఠేశ్వర్ : అంగన్వాడి ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేస్తూ ముందస్తు అరెస్టులు చేసి అంగన్‌వాడీ సెంటర్‌ల తాళాలను పగులగొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మెను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. సమ్మె పిలుపు నేపత్యంలో నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలో అంగన్‌వాడీ ఉద్యోగులను ముందస్తుగా అరెస్టు చేసి సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు యత్నించారని మండిపడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం కలెక్టర్లకు పై అధికారులకు వినతి పత్రం ఇచ్చినా అవేం పట్టించుకోకుండా వారిని అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. సమ్మె చేసే హక్కు రాజ్యాంగంలో ఉందని, సెంటర్ తాళాలను పగలగొట్టడం అంటే ప్రభుత్వం వైఖరి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అన్నారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లామని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ జాప్యం చేస్తుందన్నారు.

'బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారు. గత 45 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. ఆయన వీరికి కనీస వేతనము, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత చట్టబద్ధమైన సౌకర్యములు కల్పించాలని కనీస వేతనం నెల 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు చెల్లించి రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల రూపాయలు హెల్పర్స్ కు 5 లక్షల రూపాయలు చెల్లించాలి. ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా ప్రమోట్ చేయాలని అనేక డిమాండ్లతో సమ్మె నోటీసులు అనేకసార్లు ఇచ్చినట్టు తెలిపారు. కానీ అవేం పట్టించుకోకుండా అధికారులు ఉద్యోగులను ఇబ్బంది పెట్టేటువంటి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు వారు పెట్టినటువంటి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సిఐటియూ వారికి మద్దతుగా దశలవారీగా ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, రాజ సులోచన వాణి, జరీనా సరిత సునీత శివ రాజమ్మ సుజాత రాధికా స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- చలో కమిషనరేట్ వెళ్లకుండా ఎక్కడికక్కడ ఆశాల ముందస్తు అరెస్ట్
- ఆశావర్కర్‌లు అంటే ప్రభుత్వానికి అంత భయమెందుకు
- ముందుస్తు అరెస్టులు ఖండించిన సీఐటీయూ



డిచ్‌పల్లి : టోల్‌ప్లాజా ఎదుట ఆందోళన చేపట్టిన ఆశాలు



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/బాల్కొండ

ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాని అడ్డుకోడానికి విచ్ఛిన్నం చేయడానికి నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆశ వర్కర్లను అందరిని ముందస్తు అరెస్టు చేశారని అన్నారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని అన్నారు. ఆశా వర్కర్లుకు ఫిక్స్‌డ్ వేతనం రూ 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం అదనపు పని భారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్ల సాధనకు హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయం ధర్నాకు ఆశా వర్కర్లు అంతా బయలు దేరి వెళ్తుంటే రైల్వే స్టేషన్లో పోలీసులు ఆశా వర్కర్లు ని ట్రైన్ నుండి దింపేసి, వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా పోరాటాలను చేసే వాళ్ళని నిర్బంధించాలని చూస్తుందని ఇది సరైనది కాదు ఇప్పటికైనా ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చెయ్యకపోతే పోరాటాలను ఉధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక సుకన్య రేవతి లలిత రాదా తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద రహదారిపై రాస్తారోకో

డిచ్‌పల్లి : సమస్యలు విన్నవించుకోవడానికి హైదరాబాద్ వెళుతుంటే అడుగడుగునా పోలీసులను పెట్టి అడ్డుకోవడం దేనికని, తమ సమస్యల పరిష్కారానికి గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదని ఆశా కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి హైదరాబాద్ లో కమిషనర్ కార్యాలయం ముట్టడికి వెళుతుండగా ముందస్తుగానే డిచ్‌పల్లి మండలంలోని ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు స్వప్న ను (సిఐటియు) తో పాటు 30మంది ఆశా కార్యకర్తలను పోలిస్ స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నం వరకు కుర్చుండ బెట్టుకుని వదిలి వేశారు. ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద వాహనాలు, బస్సుల్లో వెళ్తుండగా ముందస్తు సమాచారంతో వారందరిని హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఆశా కార్యకర్తలు పోలీసుల తీరును నిరసిస్తూ జాతీయ రహదారి44 పై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ సమస్యలు విన్నవించుకోవడానికి వెళ్తుంటే అడ్డుకోవడం ఎందుకని ప్రశ్నించారు.

తాము సమాన పనికి సమాన వేతనం అడుగుతున్నామని, చేయని పనుల వేతనాన్ని మేము అడగట్లేదన్నారు. చేసే పనిని మీరు చూసి మాకు వేతనం ఇవ్వండి. ప్రతి అశా కార్యకర్తలతో శుభ్రత, పరిశుభ్రత, దోమకాటు, లిప్రిల్ సర్వే, తోపాటు టీకాల సర్వే,ఇంకా అనేక సర్వేలు చేయిస్తూనే మా పొట్ట కొడుతున్నరని మండిపడ్డారు. ప్రభుత్వం ఇకనైనా మమ్మల్ని గుర్తించి న్యాయమైన డిమాండ్ లను నేరవేర్చే విధంగా చూడాలని సూచించారు. ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద నిర్మల్, ఆర్మూర్, బోధన్, నిజామాబాద్, కడెం, అదిలాబాద్ తో పాటు ఎక్కడికి అక్కడ ఆశ వర్కర్ల అరెస్టు చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ కార్యకర్తలను హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకోవడానికి టోల్ ప్లాజా వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

ఆశాల ముందస్తు అరెస్ట్

జక్రాన్‌పల్లి : మండలంలోని పలు గ్రామాల ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేసినట్లు జక్రాన్‌పల్లి ఎస్ఐ తిరుపతి సోమవారం తెలిపారు. ఆశా వర్కర్ల ధర్నా హైదరాబాదులో సోమవారం నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు 44 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

బాల్కొండ మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మున్సిపల్ పారిశుధ్య డ్రైవర్ల సమ్మె

- మద్దతునిచ్చిన వామపక్ష, కార్మిక సంఘాలు, అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా



నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య వాహనాలు నిలిపివేసి డిఆర్‌సి వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, బీఎల్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సుధాకర్ లు హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్, ఓమయ్య, సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు మేడే కానుకగా పెంచిన వెయ్యి రూపాయల వేతనాన్ని రెండు నెలలు చెల్లించి, తిరిగి రికవరీ చేయడం దుర్మార్గమన్నారు. పెంచిన వెయ్యి రూపాయలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన వేతనాలను పారిశుధ్య డ్రైవర్లకు ఇవ్వాలని నగర మేయర్‌కి, కమిషనర్ కి విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కానందున సమ్మెలోకి వెళ్తున్నామని అన్నారు, సమస్య పరిష్కారం చేసి సమ్మెను నివారించాలని సూచించారు, డ్రైవర్లకు మెకానిక్ షెడ్డు ఏర్పాటు చేయాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు భూపతి కార్యదర్శి ఏక్నాథ్ కోశాధికారి లక్ష్మణ్, నాయకులు చంద్రసింహ , వెంకటేష్, మహేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస ప్రేరణలో హసకొత్తూర్ వాసులకు ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న మండల వాసులు

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామానికి చెందిన ఉట్నూర్ నరేష్, మాలావత్ పావని వ్యక్తిత్వ వికాస ప్రేరణలో ఉత్తమ అవార్డులను అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని హరిహర కళా వేదికగాలో జరిగిన మెగా ఇంపాక్ట్ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా ఉట్నూర్ నరేష్, మాలావత్ పావని ఉత్తమ వ్యక్తిత్వ వికాస ప్రేరణలో ఉత్తమ అవార్డ్ అందుకున్నారు. యువతరానికి మార్గ నిర్దేశకులుగా నిలవాలని సూచించారు. అనంతరం అవార్డు గ్రహీత నరేష్ మాట్లాడుతూ తను ఎంతగానో ఇష్టపడే ప్రజాస్వామ్య సంస్కరణల కోసం పాటు పడే ఫౌండర్ జయ ప్రకాష్ నారాయణ చేతులమీదుగా అవార్డులను అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమప్రతిభ, సామర్థ్యాన్ని వెలికి తీసిన గురువులు అంతర్జాతీయ ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, హైదరాబాద్ నలిని టీచర్, తదితరులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో యువతరానికి ప్రేరణ సదస్సులు నిర్వహిస్తామని వారు తెలిపారు. భార్య భర్తలైన నరేష్ పావని దంపతులు ఇద్దరు అవార్డు కోసం పోటీ పడటం కొసమెరుపు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఐపీఎస్ అధికారిణి సరిత, రచయిత సనాతన ధర్మం సీనియర్ నటుడు తనికెళ్ళ భరణి, అవధాని ఉపన్యాసకుడు గరికపాటి నరసింహారావు, యోగా శిక్షకులు, మాజీ గవర్నర్లు, మాజీ ఐఏఎస్ అధికారులు, యింపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఈగ సంజీవ్‌రెడ్డి

- స్కూల్ గేమ్స్ నిర్వహణకోసం మండలానికి 50వేలు ఇవ్వాలని నిర్ణయం
- జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు, నూడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచిన ఓడిన నిరుత్సాహ పడకుండా రాబోయే పోటీల్లో సత్తాను నిరూపించుకుని గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని జిల్లా ఒలంపిక్ సంఘ అధ్యక్షులు, నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ ఎస్‌జిఎఫ్ మండల స్థాయి 10నుండి 13వరకు జరిగే క్రీడా పోటీలను ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి స్కూల్ గేమ్స్ నిర్వహణ కోసం 50 వేల రూపాయలను అందజేసే విధంగా ఒలంపిక్ కమిటీలు నిర్ణయించి కలెక్టర్‌కు కమిటీ తీర్మానాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ నిధుల నుండే కాకుండా ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకుని వెళ్లి మండల స్థాయి క్రీడా పోటీలకు నిధులను కేటాయించే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా ఒలంపిక్ కమిటీలో నిధులు లేవని నీదులు వచ్చిన క్రీడా పోటీలకే వేచ్చించడం జరుగుతుంద న్నారు. ముగింపు క్రీడా పోటీలకు ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వస్తున్నాట్లు ఈగ సంజీవ్ రెడ్డి ప్రకటించారు. అంతకుముందు క్రీడా కురులకు పరిచయ కార్యక్రమం అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. వాలీబాల్ ఆడి పోటీలు ప్రారంభించారు. మార్చ్ ఫాస్ట్ చేసిన ఇందల్ వాయి కి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి నల్లవెల్లి కి, తృతీయ బహుమతి ఎల్లారెడ్డి పల్లి పాఠశాలలకు బహుమతులను ప్రదానం చేశారు.సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. కార్యక్రమం లో పిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,వెంకటేశ్వర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్, సర్పంచ్ పాశం సత్తేవ్వ నర్సింలు, ఎంపిటిసి మారంపల్లి సుధాకర్, సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువెరి గంగా దాస్, పాఠశాల చైర్మన్ నమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల కార్యక్రమాలను సందర్శించిన సెంట్రల్ టీం



మహిళా సంఘాల చిరువ్యాపారాలను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పిప్రి గ్రామంలో భరత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ సెక్రెటరీ విభాగానికి చెందిన ఐదుగురు అసిస్టెంట్ సెక్షన్ ట్రేయిని అధికారులు మహిళా సంఘాల పనితీరును చేపట్టే ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ సంఘాల ద్వారా బ్యాంకు లోన్ ద్వారా అప్పులు తీసుకొని నడుపుతున్న బట్టల షాపులు, కిరణం షాపులకు ప్రత్యక్షంగా వెళ్లి సందర్శించారు. ఐకెపి చేపడుతున్న ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ అధికారులు వైశాలి షేకవత్, అవంతిక, ప్రతీక చాహర్, శివం కుమార్, కూనత్ మరియు ఎపియం కుంట శ్రీనివాస్, ఏపీవో నర్సయ్య, ఐకేపీ సీసీ రఘుపతి, సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీ అరిగెల స్వామీ సరితా, ఉప సర్పంచ్ రవీందర్, కార్యదర్శులు శేఖర్, హేమ, కరోబార్ ముత్తన్న పాల్గొన్నారు.

గీతలు దాటుతున్న గులాబీ గొడుగులు

నవతెలంగాణ-నందిపేట్



గులాబీ గొడుగులు రాష్ట్రాలను దాటి బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే .... మోర్తాడ్ ప్రాంతానికి చెందిన బద్దం నాగరాజు తన భార్యతో విహారయాత్రకు వెళ్లారు. ఐతే సీఆర్, కవిత, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఫొటోలతో తయారు చేయించిన గులాబీ రంగు గొడుగులను మోర్తాడ్ వాసి బద్దం నాగరాజు తన భార్యతో కలిసి లద్దాక్ ప్రాంతంలోని సియచిన్ మంచు కొండపై ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచమంతా తెలిసేలా దీనిని ప్రదర్శించానని ఆయన తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ స్థాయిని మరింత పెంచినందుకు నియోజకవర్గంలో అటు నెటిజన్లు ఇటు బీఆర్ఎస్ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బద్దం నాగరాజు దంపతులపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కులసంఘాలు

నవతెలంగాణ-ఏర్గట్ల



తొర్తి గ్రామంలోని మాల జంబుక సంఘం, మాల దోస్ పాల్ సంఘం, మాల కుండ సంఘం సభ్యులు, ముస్లిం మైనార్టీ, గంగపుత్ర, గౌడ, యాదవ, కుమ్మరి, ఆదివాసీ నాయక్ పోడ్ సంఘాల సభ్యులు మంత్రి ప్రశాంత్ రెడ్డికే ఓటు వేస్తామని సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,తొర్తి సర్పంచ్ కుండ నవీన్, ఉపసర్పంచ్ తాహెర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు,నాయకులు గణేష్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు



ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్‌వాడీల సమ్మెను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. విగ్నేష్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వమే గ్రామ కార్యదర్శి, గ్రామ అధికార యంత్రంతో కలిసి అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొట్టి, అక్రమంగా లోపటికి వివోఏలను తీసుకెళ్లి సెంటర్లు నడిపే కుట్ర చేసిందన్నారు. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని కూని చేయటమేనని అన్నారు. కనీసం 25 వేల అయితేనే కుటుంబం నడుస్తుందని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు సుమారు 13వేలు వేతనం ఇస్తుందని, కూడా సక్రమంగా ఇవ్వటం లేదని తెలిపారు. వారిని పర్మినెంట్ చేయటం లేదని, కనీస వేతనం అమలు చేయడం లేదని అన్నారు. తాసిల్దార్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారందరినీ అరెస్టు చేయాలని, దొంగతనం నేరం కూడా పెట్టాలని ఫిర్యాదు చేశారు. ఎన్ని బెదిరింపులకు గురి చేసినా, సమ్మె నడుస్తుంది అని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు రజిత సులోచన, సురేఖ, రాజ్యలక్ష్మి, స్వప్న, టీచర్లు, ఆయమ్మలు పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్ రెడ్డికే మా మద్దతు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన మాదిగ సంఘం-2 సభ్యులు రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ మేరకు సోమవారం సంఘ భవనంలో 25కుటుంబాల సభ్యులతో సంఘ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తూ, సంఘ సభ్యుల ఓట్లన్నీ ఆయనకే వేయాలని నిర్ణయించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. మాదిగ సంఘం సభ్యులకు మండల బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ సక్కారం అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

బీజెపి నుండి బీఆర్ఎస్‌లోకి

- కండువా కప్పిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.సోమవారం డిచ్ పల్లి మండలం లోని సుద్దపల్లి గ్రామానికి చెందిన బిజెపి నుండి పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ రెడ్డి, సుద్దపల్లి గ్రామ విడిసి సభ్యులు పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్ పై విద్యార్థులకు పోటీలు



బహుమతులు అందజేసిన ఎంఈవో స్వామి

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మిల్లెట్ ఇస్ సూపర్ ఫుడ్ అండ్ డైట్ పేడ్ అనే అంశంపై సోమవారం సైన్స్ సెమినార్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని ప్రైవేటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పల్లికొండ ఉన్నత పాఠశాలకు చెందిన రిషిక ప్రథమ, బడా భీంగల్ ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య ద్వితీయ, పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలకు చెందిన సదా శ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి మండల విద్యాధికారి స్వామి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు లింబాద్రి, లింకన్, గంగ మోహన్, నవీన్, లింగం తదితరులు పాల్గొన్నారు .

మండలంలోని పల్లికొండ ఉన్నత పాఠశాలకు చెందిన రిషిక మండల కేంద్రంలో నిర్వహించిన సైన్స్ సెమినార్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయి లో జరిగే సైన్స్ సెమినార్ పోటీలకు ఎంపిక చేశారు.

డ్రగ్స్ నియంత్రణపైన అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ జె సి ఐ ఇందుర్ సంయుక్తంగా తెలంగాణ స్టేట్ మైనారిటీ రెసిడెన్షియల్ ఇంటర్ కాలేజ్, నాగారం లో డ్రగ్స్ నియంత్రణ పైన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ.. పిల్లలు మత్తు కు లోనవకుండ చదువు పై దృష్టి సాధించి తల్లి తండ్రులకు, కాలేజీ మంచి పేరు తేవాలని మాట్లాడారు. కార్యక్రమం లో జె సి ఐ ఇందురు అధ్యక్షులు నయన్, ఆర్ ఎల్ సి మహమ్మద్ అబ్దుల్ బషీర్, జెసిఐ ఇందూరు పూర్వ అధ్యక్షులు విజయనంద్ , ఇలియాస్, మౌలానా, యోగి, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ వేల్పూర్ కొత్త భవనాన్ని మంజూరు చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

టీఎస్ డబ్ల్యు ఆర్ఎస్ వేల్పూర్‌లో కొత్త భవనాన్ని మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవార కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ డబ్ల్యు ఆర్ఎస్ జూనియర్ కాలేజ్ వేల్పూర్‌లో 2016లో మంజూరు చేసినా సొంత భవనం లేదని అన్నారు. ప్రస్తుతం టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ ఆర్మూర్ పాఠశాల పక్కన ఉన్న పాత రేకుల షెడ్‌లో పాఠశాల నడుస్తోందని తెలిపారు. వర్షాకాలంలో లీకేజీ కారణంగా తడి నేలతో నిండి ఉంటుందని అన్నారు.

అన్ని గదులలో కిటికీలకు కిటికీ తలుపులు లేవని, పది రోజుల క్రితం సెప్టిక్ ట్యాంకు కూలిపోయింది, మరుగుదొడ్లు సరిపడా లేకపోవడంతో విద్యార్థులు మరుగుదొడ్ల కోసం బయటకు వెళ్తున్నారని అన్నారు. భోజనశాల లేకపోవడంతో విద్యార్థులు ఆరుబయట నేలపై కూర్చొని భోజనం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వము కేటాయించిన భూమిలో కొత్త భవనాన్ని నిర్మించాలని, అంతవరకు ఇప్పుడు ఉన్న రేకుల షెడ్డు కు మరమ్మత్తులు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని వేల్పూర్ పాఠశాల తల్లితండ్రులు కోరారు.



నిజామాబాద్‌సిటీ : మాట్లాడుతున్న వేల్పూర్ వాసులు

దరఖాస్తు చేసుకున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

దరఖాస్తు చేసుకున్న పోడు భూములకు పట్టాలని ఇవ్వాలని కోరుతూ నిజామాబాద్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్ మాట్లాడుతూ..భీంగల్ మండల కేంద్రంలోని జిరాయత్ నగర్, తదితర గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న చాలామందిలో కొంతమందికే పట్టాలు రావడం, మరి కొంతమందికి ఆన్లైన్లో ఉన్న పట్టాలను ఇవ్వకుండా కాలయాపన చేయడం సరైనది కాదని అన్నారు. ఎప్పటి నుంచో ఐదు ఎకరాల స్థలంలో కబ్జాలో ఉన్న రైతులకు కేవలం ఒక ఎకరం, రెండు ఎకరాల వరకే రావడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయమై జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డి ని ప్రజాపంతా ఆధ్వర్యంలో కలిసి పోడు భూములపై చర్చించడం జరిగిందని వారు దానికి సానుకూలంగా స్పందించాలని వారు గుర్తు చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు వచ్చే విధంగా ప్రభుత్వానికి తెలిపి పరిష్కారం చేస్తామని వారు హామీనిచ్చారు. కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్, రైతులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ- నవీపేట్

మండలంలో ధరణి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరించాలని జన చైతన్య వేదిక అధ్యక్షులు సంజీవ్ కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ధరణిలో డిజిటల్ సైన్, డేటా కరెక్షన్ లాంటి అనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 180 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో అనంతరావు, అబ్బన్న, శోభన్ పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణాలు నాణ్యతగా చేపట్టాలి

- ఎంపిడిఓ లక్ష్మణ్

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని కొత్తగా కొత్తగా ఏర్పడ్డ పంచాయతీల్లో భవనాలు లేక పాలనకు ఇబ్బందులు ఏడుకుంటున్న విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు,మూడు నెలల క్రితం మండలంలోని కొత్తగా ఏర్పడ్డ పంచాయతీలకు పక్క భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా సోమవారం ఎంపిడిఓ లక్ష్మణ్ కొత్త పంచాయతీల సర్పంచులతో సమావేశం నిర్వహించారు. నూతన భవనాలకు అవసరం అయ్యే నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేవని, భవన నిర్మాణాలు నాణ్యతతో కూడిన పనులు చేపట్టి, త్వరగా పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిఒ రాజేష్, ఎస్సి తండా సర్పంచ్ శర్మన్ నాయక్, ఇందిరానగర్ తండా,బీల్యాతండా సర్పంచ్ రాజేష్, మరియా తండా, మోహిదీన్ సాబ్ తండా, సర్పంచులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ

కక్షతో చంద్రబాబుపై తప్పుడు కేసులు

- దేగాం యాద గౌడ్



నిరసన తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కక్ష పెంచుకొని బురద జల్లాలని దురుద్దేశంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకొని అవినీతి మరకలు పూయాలని విశ్వ ప్రయత్నం చేస్తూ నారా చంద్రబాబు నాయుడిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించారని టీడీపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆరోపించారు. టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ కార్యాలయంలో మూతికి నల్ల గుడ్డ కట్టు కొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ తను చేసిన అక్రమాలను అవినీతిని కప్పిపుచ్చుకుంటూ 16 నెలలు జైలులో ఉన్నది గుర్తుకు తెచ్చుకొని అవినీతి మరకలేని, జాతీయస్థాయిలో మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న నారా చంద్రబాబు నాయుడు మీద కక్ష పెంచుకొని తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించారని అన్నారు. అధికార యంత్రాంగన్ని గుప్పిట్లో పెట్టుకుని, జగన్ రాసిన స్క్రిప్ట్‌ని చదివి వినిపిస్తున్నారని, దీనిని ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. న్యాయవ్యవస్థని తమ ఆధీనంలో తీసుకొని మాజీ ముఖ్యమంత్రిని రాజమండ్రి జైల్లో వేయడం సరికాదని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ నాయకులు రెంజర్ల సురేష్, అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, అనుబంధ సంఘ అధ్యక్షులు బొబ్బే నరసింహ, షేక్ ఫెరోస్, రాష్ట్ర అనుబంధ కమిటీ నాయకులు కోయెడీ నర్సింలు, సంజయ్, అర్బన్ సీనియర్ నాయకులు అంబికా సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, లవంగా రాజు, నవాతే నర్సయ్య, రమేష్ గౌడ్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

నవతెలంగాణ-ముప్కాల్/ఆర్మూర్

ప్రముఖ వ్యాపారవేత్త, వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ అధినేత ఏనుగు దయనంద్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు క్రీడాసామగ్రిని సోమవారం అందజేశారు. మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 14 వాలీ బాల్ కిట్స్, 2 వాలీ బాల్ నెట్స్, 50 స్పోర్ట్స్ డ్రెస్సులు, 45 డ్యూయల్ డెస్క్ బెంచీలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం సర్పంచ్ ఆకుల రాజేశ్వర్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్, ఉపాధ్యాయులు పీఆర్టీయూ మండల అధ్యక్షులు సామ ప్రసాద్, ఎస్ఎంసీ ఛైర్మన్ దాస్, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముప్కాల్: క్రీడాసామాగ్రి అందజేస్తున్న సర్పంచ్

ఆర్మూర్ :మండలంలోని మిర్దాపల్లి ఉన్నత పాఠశాలకు క్రీడదాత విద్యాదాత వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఏనుగు దయానంద రెడ్డి పాఠశాలకు దాదాపు 50 వేల రూపాయల విలువగల క్రీడ సామాగ్రి నీ సోమవారం అందజేశారు. వాలీబాల్ హాకీ స్టిక్స్ హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. క్రీడ సామాగ్రి వితరణ కార్యక్రమం వ్యాయామ ఉపాధ్యాయులు రాజేష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచ్ ,ఉప సర్పంచ్, మధు వర్మ , ఎస్ఎంసి చైర్మన్ మోహన్, సభ్యులు అశోక్ , వీడిసి సభ్యులు నవీన్ షాదుల్లా ,మన ఊరు మనబడి చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14నుండి అంతర పాఠశాలల కీడోత్సవాలు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల పరిధిలోని కిసాన్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈనెల 14వ నుండి 16వరకు 67వ ఎస్‌జిఎఫ్ ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడోత్సవాలు జరుగుతాయని టోర్నమెంట్ కన్వీనర్ ఎం. సాయన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లో ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో ఉమ్మడి బాల్కొండ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పాల్గొంటున్నారని తెలిపారు.

దశాబ్ది ఉత్సవాల బుక్లెట్ పంపిణీ

నవతెలంగాణ-ధర్పల్లి

దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని బుక్‌లెట్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందించగా సోమవారం ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి తన ఛాంబర్లో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు ఈ బుక్లెట్ లో ప్రచురించారని అన్నారు. ఇంతటి అభివృద్ధి సాధించిన తెలంగాణ ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అందాలు,హరిత హారం మొక్కలు,గంగపుత్రులకు అందించిన చేపల పెంపకం, పంటపొలాలు, రోడ్లు, ఇలా అన్ని రకాల అభివృద్ధిని కళ్ళముందు కనిపించేలా బుక్‌లెట్ ప్రచురించారన్నారు. ఈ విశేషాలు ప్రజలందరికి తెలియచెయ్యాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మణ్, ఎంపిఒ రాజేష్, సర్పంచులు రాజేష్, మంజుల, లింబియా నాయక్, గుగులోత్ స్వామి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్



చెక్కు అందజేస్తున్న మురళీధర్‌రెడ్డి

మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో కల్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొద్దుటూరు మురళి ధర్ రెడ్డి, కొనపత్రి కవిత కాశిరాం, బి ఆర్ ఎస్ జిల్లా యువజన విభాగం సీనియర్ నాయకులు మల్యాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-భీంగల్/ ఏర్గట్ల

మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన కొరాడి రాజును కాంగ్రెస్ పార్టీ బీసీ మండలాధ్యక్షు ని గా నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో బీసీ మండల అధ్యక్షుడు కోరాడి రాజును, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుప్కల్ గ్రామానికి చెందిన పెండ్యాల బొర్రన్న ను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి , పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ ల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొదిరే స్వామి, డిసిసి డెలిగేట్ కుంట రమేష్ పాల్గొన్నారు.

ఏర్గట్ల: తడపాకల్ గ్రామానికి చెందిన జింక అన్వేష్ యాదవ్‌ను బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఈరవత్రి అనిల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి బీసీసెల్ మండలాధ్యక్షునిగా సోమవారం నియమించారు. అనంతరం జింక అన్వేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పెద్దలు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పాటుపడుతానని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గడ్డం జీవన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, జిల్లా జనరల్ సెక్రటరీ పెద్దిరెడ్డి రవి, దొబ్బల రమేష్ పాల్గొన్నారు.



ఏర్గట్ల: బీసీసెల్ మండలాధ్యక్షునికి నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

అనాధ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో గత నాలుగు రోజుల క్రితం ఆనారోగ్యంతో గుర్తు తెలియని వృద్ధుడి అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు. 4వ ఠాణా యస్ఐ సంజీవ్ అనుమతితో ఆ అనాధ శవానికి అంత్యక్రియలను నిర్వహించామని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో నాలుగో ఠాణా పోలిస్ సిబ్బంది నవిన్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు దారం గంగాధర్, ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ, మద్ది గంగాధర్ , శేషు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కవికి డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ పురస్కారం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



పురస్కారం అందుకుంటున్న ప్రేమ్‌లాల్

జిల్లా కేంద్రానికి చెందిన కవి, ఉపాధ్యాయుడు ప్రేమ్ లాల్ కు సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం లో సోమవారం సముద్రాల వేణుగోపాలచారి, మాజీ ఎంపీ, వకుళ భరణం కృష్ణమోహన్ రావు, బి. లక్ష్మీ కాంతం ఐఏఎస్ రిటైర్డ్, దైవజ్ఞనమ్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భగా పలువురు ఉదాధ్యాయులు ఆయనను అభినందించారు. అర్పిత సంస్థ ఆధ్వర్యంలో పురస్కారం అందుకున్నారు.

ప్రొసీడింగ్ కాపీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్

మండలంలోని పడకల్ గ్రామానికి శాసనసభ్యులు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఎస్ డి ఎఫ్ నిధుల నుండి కేశ్‌పల్లి రోడ్ మాల సంఘానికి 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్, మహిళా సంఘానికి ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రిత్విక్, ఎంపీటీసీ గంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, మహిళా సంఘ వీవో ఏలు, మాల సంఘ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన లస్మాయికి రూ.60వేల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి, రాజారెడ్డి, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి : సీఎంఆర్ఎఫ్ అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన నసీమా బేగంకు రూ. 2లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో రాంనగర్ ఎంపీటీసీ స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు రజక్ ఖాన్ , మండల సీనియర్ పార్టీ నాయకులు అక్బరుద్దీన్, షబ్బీర్, జునాయుద్దిన్, నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణామృత ప్రాశన పంపిణీ

నవతెలంగాణ-మోపాల్



స్వర్ణామృత ఔషధం వేస్తున్న ఆలయ ధర్మకర్త

ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రం నర్సింగ పల్లిలో స్వర్ణామృతప్రాశన కార్యక్రమం సోమవారం నిర్వహించినట్టు ఆలయ ధర్మకర్త శ్రీమాన్ నర్సింహరెడ్డి తెలిపారు. 15 ఏండ్ల వయసుగల పిల్లలకు ఈ దివ్యౌషధం ఉచితంగా తొమ్మిది సంవత్సరాల నుండి దాదాపు 3 లక్షల 25వేల మందికి ఇచ్చామని తెలిపారు. ఔషధం తీసుకున్న పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు చలాకీగా ఉండడం జ్ఞాపకశక్తి పెరగడం చూశామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారాచార్యతో పాటు రమేష్, నర్సారెడ్డి, రవిందర్ యాదవ్, మారుతి, సరేష్, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రిలే దీక్షకు మద్దతు


దీక్షలో పాల్గొన్న కార్మికులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

నిజాం దక్కన్ షుగర్స్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు భారతీయ విద్యార్థి సేన బీవీఎస్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కస్ప లింగం మాట్లాడుతూ.. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ లే ఆఫ్ వెంటనే ఎత్తివేయాలని, కార్మికులకు రావాల్సిన 93నెలల బకాయిలను, చనిపోయిన కుటుంబాలకు 50లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులకు మద్దతుగా నయీమ్, రాంబాబు, శ్రీనివాస్, బాలకృష్ణ, ఎండి షరీఫ్, ఎస్.కె అన్వర్ మియా, భవన్ ఋషి, నయీముద్దీన్, చందు, బి.వి.ఎస్ వికాస్, సన్నీ తదితర నాయకులు పాల్గొన్నారు.

రామేశ్వర ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని రామేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పుండరీకం సేట్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు ఆలయంలో గణపతి హోమం, సత్యనారాయణ వ్రతం, అభిషేకం నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, లోక సంతోష్, వడ్ల సంగమేశ్వర్, రాజేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

11వ రోజు సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్ష

నవతెలంగాణ-బోధన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో సోమవారం 11 వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో ఎడపల్లి మండలానికి చెందిన సమగ్ర శిక్ష మెసెంజర్ ఉద్యోగిని తన 3 నెలల చిన్నారిని ఒడిలో తీసుకుని దీక్షలో కూర్చున్నారు. తమ జీవితాలు ఎంత దీన స్థితిలో ఉన్నాయో ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడానికి తాను తన 3 నెలల చిన్నారిని తీసుకుని దీక్షలలో పాల్గొన్నట్టు ఆమె తెలిపారు. కావున ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా కనికరించి తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆర్మూర్ జేఏసీ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు.


నిరసనలో మూడు నెలల చిన్నారితో సమగ్ర శిక్ష మెసెంజర్

సమ్మెకు సంఘీభావం 5000/- విరాళం..

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సోమవారం పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ఇల్తెపు శంకర్ సంఘీభావం తెలిపి, సమ్మెకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధి సేకరణకు ఆయన 5000ల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో కీలకమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు. అంత వరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో జేఏసీ నాయకులు విజయ్, బాబు, రాజు, యూసుఫ్, రేఖ, కవిత, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

13, 14 తేదీలలో జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు

నవతెలంగాణ-తాడ్వాయి

జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఈ నెల 13, 14 తేదీలలో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశపు హాలు నందు నిర్వహించనున్నామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న ఉదయం 10.30 గంటలకు గ్రామీణాభివృద్ధిపై 2వ స్థాయి, మధ్యాహ్నం ఒంటి గంటకు విద్య, వైద్యంపై 4వ స్థాయి, మధ్యాహ్నం 3 గంటలకు పనులపై 7వ స్థాయి, ఆర్థిక, ప్రణాళికపై ఒకటవ స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించనున్నామని అన్నారు. 14న ఉదయం 10.30 గంటలకు సాంఘీక సంక్షేమంపై 6వ స్థాయి, మధ్యాహ్నం ఒంటి గంటకు మహిళా శిశుసంక్షేమంపై 5వ స్థాయి, 3గంటలకు వ్యవసాయంపై 3వ స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. స్థాయి సంఘం సభ్యులు సకాలంలో హాజరు కావాలని, సంబంధిత అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని సాయగౌడ్ కోరారు.

గోసంగి సభ్యులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే


పనులను ప్రారంభిస్తున్న వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-మాచారెడ్డి

గోసంగి సభ్యులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని బిజెపి కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో గోసంగి సంఘం కమ్యూనిటీ స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోసంగి సభ్యులు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉందని, గోసంగి సభ్యులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గ్రామ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రెంజల్

ఈనెల 16న రెంజల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్టు ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఉదయం 10:30 నిమిషాలకు ఎంపీపీ లోలపు రజిని కిషోర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని ప్రాదేశిక సభ్యులు, గౌరవ సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్‌లు, సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

భక్తులతో కిటకిటలాడిన దక్షిణ కాశీ


భక్తులతో నిండిపోయిన ఆలయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి సోమవారం పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం


ఆర్థికసాయం అందజేస్తున్న కిష్టయ్య

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని భగీర్థిపల్లి గ్రామానికి చెందిన పెంటవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో అంతక్రియల కోసం గ్రామానికి చెందిన కిష్టయ్య రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్సే గెలుస్తది

- పీసీసీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్

నవతెలంగాణ-లింగంపేట్

రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ నాలుగు స్థానాలు గెలుస్తుందని పీసీసీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్ తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు కుటుంబాలలో చిరునవ్వు చూసే విధంగా 2 లక్షల రుణమాఫీ అందిస్తామని, కౌలు రైతులకు ఎకరాకు 15వేల పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడమే కాక వారి జీవితాలతో చెలగాటమాడుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి ఎత్తివేసి పోడులావని హక్కు పత్రాలను అందిస్తామని అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఉచిత కరెంటుతో పాటు రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి ఉందని తప్పకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. సమావేశంలో రవికుమార్ గుప్తా, బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

నవతెలంగాణ-ఎడపల్లి

మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికరి రాజ్ కుమార్ అన్నారు. ఎన్‌సిడి దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహనా సదస్సును ఆయన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాల బాలబాలికలకు ఆరోగ్య పరీక్షలను సైతం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని మంగల్‌పాడ్ గ్రామపంచాయతీలోని డ్వాక్రా మహిళలతో ఆయన మాట్లాడారు. బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులపై మహిళలు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. చక్కెర అతిగా వాడినట్లయితే షుగర్ వ్యాధి వస్తుందని, ఉప్పు అతి ఎక్కువగా వినియోగిస్తే బీపీ ఎక్కువ కావచ్చునని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐకెపి వివోఏ కుమ్మరి పుష్ప, స్వయం సహాయక సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజ్‌కుమార్

శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మోటాట్‌పల్లి సర్పంచ్ మోటాటి రాజేశ్వరి రాజిరెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆగస్టు 15వ తేదీన గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకాలు, ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని ఈ విషయాన్ని భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని జిల్లా అధికారులు స్పందించి ధ్వంసం చేసిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫిర్యాదుపై ఎస్సై సాయికుమార్‌ను వివరణ కోరగా శిలాఫలకాలను ధ్వంసం చేసినట్లు ఫిర్యాదు అందిందని నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగజేసినా, అల్లర్లకు పాల్పడిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.


వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

రేషన్ షాపులోవి ప్లాస్టిక్ బియ్యమా? పోషకాల బియ్యమా ?

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలోని రేషన్ షాప్‌లో ఇచ్చేటటువంటి బియ్యం ప్లాస్టిక్ బియ్యమా? లేక పోషకాల బియ్యమా ? అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. రాజంపేట బిజెపి నాయకులు సోమవారం ఎమ్మార్వో అనిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల వచ్చిన రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వచ్చాయని ఇవి ప్లాస్టిక్ బియ్యమా లేదా పోషక పదార్థాలు కలిగిన బియ్యమా అని తెలుసుకోవడం కోసం వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఒకవేళ అవి ప్లాస్టిక్ బియ్యమే అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరగా బియ్యాన్ని పరీక్షించి ప్రజల భయాన్ని పోగొట్టాలని వారు తెలిపారు. లేని పక్షాన బిజెపి పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గుర్రాల రాము, సెక్రటరీ నాగరాజు, బూత్ అధ్యక్షులు ప్రవీణ్, పిట్ల నరేందర్, ప్రణయ్, కోతి బుచ్చయ్య, గంగాధర్, గజ్జల ప్రకాష్, సుమన్ చారి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగిల్ విండోలతోనే రైతుల మనుగడ

- ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-పిట్లం

సింగిల్ విండో లతోనే రైతుల మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. సోమవారం మండలంలోని బండాపల్లి గ్రామంలో 16 లక్షల సొసైటీ నిధులతో నిర్మించతలపెట్టిన గోదాం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆర్థిక అభివృద్ధిలో పురోగమించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం సింగిల్‌విండోల ద్వారానే స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందజేస్తూనే ఖరీఫ్, రబీ సీజన్‌లకు గాను రైతులు పంటలు విత్తుకోవడానికి వారికి కావలసిన విత్తనాలు, రసాయనిక ఎరువులు అందిస్తున్నట్టు తెలిపారు. సీజన్‌లవారీగా రైతులు పండించిన పంటలు దిగుబడి రాగానే వాటికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కల్పించి సింగిల్ విండోల ద్వారానే ధాన్యాన్ని సమకూర్చుకొని రైతులకు అన్ని విధాలా ఆదుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.


గోదాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గాం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, బోధన్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆమె వెంట జిల్లా ప్రచార కార్యదర్శి కరణ్‌రెడ్డి, రెంజల్ మండల మాజీ అధ్యక్షులు సంతోష్ తదితరులున్నారు.

రెడ్డి కులస్తులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


తీర్మాన లేఖను అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

పేద రెడ్డిల సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రామేశ్వరపల్లి గ్రామంలో రెడ్డి కార్పొరేషన్ కోసం గ్రామ రెడ్డి సంఘం ప్రతినిధులు ఏకాగ్రీవ తీర్మానం చేసి తీర్మాన లేఖను రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రెడ్డి కులస్తులకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ అమలు చేయాలని, తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని సూచించారు. తీర్మాన పత్రాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ అధ్యక్షులు నాగర్తి చంద్రారెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, కోశాధికారి లింగారెడ్డి, ప్రతినిధులు కృష్ణారెడ్డి, వివిధ పార్టీల రెడ్డి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలు గుర్తించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. దక్షిణ ప్రాంగణంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జె.ల్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులర్ చేయడం జరిగిందని, యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణ గుప్తా, డాక్టర్ యాలాద్రి, డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, శ్రీకాంత్, డాక్టర్ నిరంజన్, వైశాలి, సరిత, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు తీసుకువెళ్లేదెలా..?

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల సొసైటీ నుంచి ఎరువులు తీసుకువెళ్లే రైతులకు రోడ్డు బుడదమయం కావడం నానా అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సొసైటీకి వెళ్లే రోడ్డు బురదమయమై గుంతలు ఏర్పడడంతో ఎరువులు తీసుకువెళ్లడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. రోడ్డు మరమ్మతులు చేపడితే తమకు ఇబ్బందులు తప్పుతాయని రైతులు చెబుతున్నారు.

భూంపల్లిలో జెండావిష్కరణ


జెండావిష్కరణలో గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని భూంపల్లి గ్రామ శివారులోని అంబరీశుని గుట్ట వద్ద సోమవారం జెండా ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరంలాగే శ్రావణమాసం చివరి సోమవారం అంబరుశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండాను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కండక్టర్ రాజిరెడ్డి, సర్పంచ్ సంబు లలిత బాయ్, ఉపసర్పంచ్ పశుల సాయిలు, విఠల్‌రావు, మాజీ సర్పంచ్ రవీందర్‌గౌడ్, నారాయణరావు, భూంరావు, రమేష్, పూజరి శివకుమార్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం


వైభవంగా శివపార్వతుల కల్యాణం..

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ దంపతుల చేతుల మీదుగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని పోతంగల్ గ్రామంలోని బుగ్గ రామేశ్వరాలయం, గుడిమెట్‌లోని మహదేవుని, ఆలయంపెట్ సంఘంలోని సంగమేశ్వరాలయం, బూరుగుల్లోని రాజరాజేశ్వర ఆలయంలో శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గంలోని శాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్నిమండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నట్టు సోమవారం తెలిపారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడు వై. మురళి(టి న్యూస్), ఉపాధ్యక్షుడు పులి సాయిరాం(హెచ్ యమ్ టీవీ), ప్రధాన కార్యదర్శి జి హరీష్ కుమార్(ఎన్ టీవీ), కోశాధికారి ఏ సంతోష్ కుమార్(టీవీ 5), సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్(వి6) లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీనివాస్, ప్రకాష్, రమేష్, శ్యామ్,బ్రహ్మ వేణుగోపాల్, సురేష్, యాదగిరి, రవికాంత్ కార్యవర్గ సభ్యులుగా న్నారు.



ఎన్నికైన కార్యవర్గం

ప్రజావాణికి 81 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 81 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఇంటింటికి వివరించాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లుక్క గంగాధర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందించిన విస్తృత అభివృద్ధి పనులను ఇంటింటికి వెళ్లి గుర్తు చేయాలని బీఆర్ఎస్ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లుక్క గంగాధర్ అన్నారు. సోమవారం మండలంలోని చౌట్ పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సగర్వంగా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందించారన్నారు. ఈ అభివృద్ధిని కార్యకర్తలు గ్రామంలో ప్రజలకు గుర్తు చేస్తూ వివరించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే కల్లిబొల్లి కథలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్ మారు శంకర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు నవీన్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుంట ప్రతాప్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు కొమ్ముల రాజేందర్ రెడ్డి, డైరెక్టర్ బట్టు అశోక్, రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, సుంకరి మురళి ముదిరాజ్, మాజీ సర్పంచ్ అల్ల కొండ రాజన్న మాజీ ఎంపీటీసీ అల్లకొండ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రెండవ స్థానంలో నిజామాబాద్

- ప్రతి డివిజన్ లో డ్రైనేజీల నిర్మాణం
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో నిజామాబాద్ నగరం రెండవ స్థానంలో ఉందని, నిజామాబాద్ నగరంలో ప్రతి గల్లీలో రోడ్లు డ్రైనేజి లు నిర్మించామని ప్రధాన రోడ్లను విస్తరించి విశాలంగా నిర్మించామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు. నిజామాబాద్ నగరంలో డివిజన్‌కు కోటిరూపాయలతో వినాయక్‌నగర్‌లోని 6, 23 డివిజన్లలో సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు తక్కల్ ఉమా రాణి శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు సిర్ప రాజు, కార్పొరేటర్ ధర్మపురి, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓబీసీ మండల అధ్యక్షులుగా కనుగుల గంగాధర్ నియామకం..



నియామక పత్రం అందజేస్తున్న మానాల, తాహెర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఓబీసీ మండల అధ్యక్షులుగా ఇందల్ వాయి మండలంలోని చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన కనుగుల గంగాధర్ ను నియామకం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఇందల్ వాయి మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ తెలిపారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓబిసి జిల్లా అధ్యక్షుడు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కనుగుల గంగాధర్‌ను మండల ఓబీసీ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందన్, ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు కేశవేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి.. గంగాధర్

మండలంలో పార్టీ బలోపితానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న లోటుపాట్లను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని గంగాధర్ పేర్కొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని వినాయక్ నగర్, న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ లో నీ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్త కు వినతి పత్రం అందజేశారు. వాటర్ ట్యాంక్ వద్ద డ్రైనేజ్ నిర్మించక పోవడం వల్ల మురికి నీరు నిలిచి పోయి దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. ఖాళీ స్థలంలో పార్క్ నిర్మించక పోవడం వల్ల చెట్ల పొదలు, వర్షం నీరు నిలిచి విష సర్పాలు ఇండ్లలోకి వస్తున్నేయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలు మార్లు స్థానిక కార్పొరేటర్ కు విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, నిధులు కేటాయించి తొందరలో సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక మహిళ సంఘం నాయకులు సబితా, స్వప్న, అనసూయ, కాలనీ వాసులు గోపి, గోవర్ధన్, వెంకటేష్, శ్రావణ్, ఫారూఖ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏడు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, సర్పంచ్ భూస సునీత, తహశీల్దార్ అడప శ్రీధర్,మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి పంపిణీ చేశారు. బాల్కొండ, కిసాన్ నగర్, వన్నెల్ (బి)బోదెపల్లి,ఇత్వార్ పేట్, నాగపూర్, బస్సాపూర్ గ్రామాలకు చెందిన 3 కళ్యాణలక్ష్మీ, 14 షాధీముబారక్ మొత్తం 17 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు

- సీఐటీయూఐ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు
- అంగన్‌వాడీల సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అధికారులు ఎన్ని రకాలుగా భయభ్రాంతులకు గురిచేసిన ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు రమేష్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హసకొత్తూరు చౌరస్తా వద్ద మండల అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని మండలాల్లో అంగన్వాడి ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసేందుకు అధికారులు అంగన్వాడి కేంద్రాల తాళాలను పగలగొడుతున్నారన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా భయపెట్టిన, తాళాలు పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేసిన ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగి తీరుతుంది అన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తుందని, అయినప్పటికీ అంగన్వాడీ ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు సిఐటియు అండగా నిలబడుతుందన్నారు.

భీంగల్: అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసే కనీస వేతనంగా 26 వేల రూపాయల అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అంగన్వాడి కేంద్రాలలో 48 సంవత్సరాల నుండి ఎంతోమంది అంగన్వాడి కార్యకర్తలు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా 70 వేల మంది అంగన్వాడీ కార్యకర్తలు పని చేస్తున్నారని, వీరి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి కార్యకర్తల సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. ప్రతి కార్యకర్తను పర్మినెంట్ చేసి 26 వేల వేతనంతో పాటు పీఎఫ్, ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భీంగల్ పోలీసులకు అందజేశారు. సమ్మెలో మండల నాయకులు ప్రమీల, లక్ష్మి ,సంధ్య, గంగా లక్ష్మి, సువర్ణ, సునీత, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్మూర్ : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడనుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు వచ్చి సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షలుఉ రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని 26వేలు ఇవ్వాలని ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివీటి చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు పది లక్షలు, హెల్పర్‌కు 5 లక్షలు చెల్లించాలని అన్నారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. 60 సంవత్సరాలు తర్వాత అంగనవాడి ఉద్యోగులను వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలని అన్నారు. గత నిబంధనల ప్రకారం ఎస్ఎస్‌సి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలని, బీఎల్ఓ డ్యూటీలో రద్దు చేయాలని, ఐసిడిఎస్‌కు సంబంధం లేని పనులను చేయించకూడదదని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలి, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని అన్నారు. పక్కా భవనాలు మౌలిక వసతులు కల్పించాలి, 2018 అక్టోబర్ కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు 1500 హెల్పర్లకు, 750 రూపాయలు, మినీ వర్కర్లకు 1250 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. 2017 నుండి టీఏడీఏ ఇంక్రిమెంట్ ఇన్చార్జ్ అలవెన్స్ బాకాయలు మొత్తం చెల్లించాలని తెలిపారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలను పిల్లలకు ఒక్క రూపాయి 15 పైసలు నుండి ఐదు రూపాయలకు, గర్భిణీ బాలింతలకు రెండు రూపాయల 40 పైసల నుండి పది రూపాయలకు పెంచాలని, డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని అన్నారు. ఎన్‌హెచ్‌టిఎస్, ఈసీసీఈ యాప్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని, పిఆర్సి ఏరియల్ 2021 జులై, అక్టోబర్, నవంబర్ మూడు నెలల వెంటనే చెల్లించాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని, మట్టి ఖర్చులు 50 వేలు చెల్లించాలి అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆర్మూర్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పి.చంద్రకళ గోదావరి సెక్టార్ లీడర్లు లక్ష్మి, సునంద, పద్మా, లక్ష్మి, గోదావరి ,జగదాంబ, కవిత తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడి ఉపాధ్యాయులు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో మండలంలోని అంగన్ వాడి ఉపాధ్యాయులను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు అంగన్ వాడి టీచర్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై గంగారాం, పోలీసు సిబ్బంది ఉద్ధవ్, మహిళా పోలీస్ సిబ్బంది గంగామణి, నిర్మల, అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, వాణి, జ్యోతి, వరలక్ష్మీ తదితరులు ఉన్నారు.

మోర్తాడ్ :రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ బాబు డిమాండ్ చేశారు. మోర్తాడ్లో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీనియార్టీ ప్రకారం ఇంప్రూమెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 2017 నుండి ఇంచార్జ్ అలవెన్స్ బకాయిలను మొత్తం చెల్లించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లందరికి ఆసరా పథకం, కల్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అందేలా మార్పులు చేపట్టాలని అన్నారు. మూడు సంవత్సరాల రేషన్ షాప్ ట్రాన్స్పోర్ట్ చార్జీలను తక్షణమే చెల్లించాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అంగన్వాడి అధ్యక్షురాలు దేవాగంగు, మోర్తాడ్ , ఏర్గట్ల మండలాల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



మోర్తాడ్‌లో మాట్లాడుతున్న రమేష్‌బాబు



కమ్మర్‌పల్లిలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



ఆర్మూర్ : ర్యాలీ నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లు



భీంగల్: సమ్మెలో కూర్చున్న టీచర్లు



ముప్కాల్ : టీచర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎస్టీ కార్పొరేషన్ నుండి వచ్చే డబ్బులను ఆపేశారు

- అమాయక గ్రామస్తులపై కేసులు పెట్టి తిప్పుతున్నారు
- బాల్కొండ నియోజకవర్గంలో అరాచకాలను సహించబోం
- కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి హంతకులకు అండగా ఉంటున్నారని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ ఆరోపించారు. బాధితులకు ఎస్టీ కార్పొరేషన్ నుండి వచ్చే డబ్బులను ఆపేశారని, అమాయక గ్రామస్తులపై కేసులు పెట్టి తిప్పుతున్నారని విమర్శించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మనస్సు లేదని, నియోజకవర్గంలో అన్యాయాలను, అరాచకాన్ని సహించబోమని అన్నారు. మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో గతంలో మలావత్ సిద్దార్థ్ అనే గిరిజన యువకున్ని విచక్షణ రహితంగా ఆనాటి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంపిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. సోమవారం సిద్దార్థ్ తల్లి, అన్న కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్‌ను కలిసి తమ బాధను చెప్పుకున్నారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ...రెండు సంత్సరాల నుండి బాధిత కుటుంబానికి రావలసిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు రాలేవని, భర్త అనారోగ్యంతో బాధపడితే సీఎం రిలీఫ్ ఫండ్ కోసం వెళితే పేపర్‌ను మంత్రి ఆగ్రహంతో చింపేసారని ఆన్నారు. మలావత్ సిద్దార్థ్ ను చంపిన నిందితుడు కనకం రాజేశ్ ను అప్పట్లో టిఆర్ఎస్ పార్టి నుండి సస్పెండ్ చేశామని చెప్పి, ఇప్పుడు మంత్రి ప్రశాంత్ రెడ్డి తన ర్యాలీలలో తిప్పుకుంటున్నాడని విమర్శించారు. నిందితుడి కనక రాజేష్ పై పెట్టిన కేసులు, కాల్ డేటా పై ఇప్పటివరకు ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదని, మంత్రి నిందితుడికి అండగా ఉండి ప్రభుత్వం నుండి నిధుల మంజూరులో సహాయం అందిస్తున్నాడన్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉన్న గ్రామస్తులపై కేసులు పెట్టి తిప్పుతున్నారని, మంత్రి అరాచకాలను చూస్తూ ఊరుకోబోమన్నారు. బాధిత కుటుంబానికి తక్షణం న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సునీల్ కుమార్

మెప్మా పీడీగా రాజేందర్ బాధ్యతల స్వీకరణ



ఎమ్మెల్యేను కలిసి బొకేను అందజేస్తున్న పీడీ రాజేందర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మెప్మా పీడీగా రాజేందర్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. మొదట నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసిన అనంతరం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే భిగాల గణేష్ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిశారు.

వినియోగదారుల సమాచార కేంద్రం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర వినియోగదారుల సమాచార కేంద్రం నూతన రాష్ట్ర కార్యవర్గం రాఘవ రత్న టవర్స్ ఆబిడ్స్ హైదరాబాద్‌లో ఆల్ ఇండియా మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్లో జరిగిన సమావేశంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా మాయ వార్ రాజేశ్వర్-డిసిఐసి-నిజామాబాద్ జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ రతన్ సింగ్-డిసిఐసి-హనుమకొండ జిల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వింజ మూరి సుధాకర్ డిసిఐసి మహబూబాబాద్ జిల్లా, రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శి బాల లింగయ్య, డి సి ఐ సి మహబూబ్ నగర్ జిల్లా, రాష్ట్ర సహాయక కార్యదర్శి: పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, డిసిఐసి సూర్యాపేట జిల్లా, రాష్ట్ర కోశాధికారి: చింతమళ్ళ గురువయ్య డిసిఐసి నల్గొండ జిల్లా, రాష్ట్ర రీజినల్ సెక్రెటరీ గిరగాని సుదర్శన్ గౌడ్ డి సి ఐ సి- వరంగల్ జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్ మెదక్ జిల్లా, దీక్షితులు రంగారెడ్డి జిల్లా చిక్కిల్లి మధు బాబు మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి), బి సువర్ణ కామారెడ్డి జిల్లా, తిరుపతయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రామకృష్ణ ఖమ్మం జిల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మాయావార్ రాజేశ్వర్

సోయా రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి

- నకిలీ బిల్లులతో మోసం చేసిన వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి
- అధికారులకు వినతిపత్రం ఇచ్చిన హాస కొత్తూర్ రైతులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నకిలీ విత్తనాలతో మోసపోయిన సోయా రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని, నకిలీ బిల్లులతో రైతులను మోసం చేసిన వ్యాపారి పై చర్యలు తీసుకోవాలని మండలంలోని హాస కొత్తూర్ రైతులు కోరారు. సోమవారం గ్రామానికి చెందిన 86 మంది రైతులు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు తరలివచ్చి వ్యవసాయ విస్తీర్ణాధికారి రవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... గ్రామానికి చెందిన వ్యాపారి పుట్కామ్ గంగాధర్ వద్ద 86 మంది రైతులు 26 కిలోల బరువున్న 242 సోయా విత్తన సంచులను కొనుగోలు చేశారన్నారు. వ్యాపారి గంగాధర్ ఒక్కో సోయా విత్తన బస్తాను రూ.3,500 నుండి రూ.3,700 వరకు రైతులకు విక్రయించాడని అన్నారు. రైతులకు సోయా విత్తనాలు కేడీఎస్ కంపెనీ అని చెప్పి ప్యాక్ చేసి వేరే విత్తనాలు అంటగట్టాడని తెలిపారు. సోయా పూత, కాత రాకపోవడంతో వ్యాపారి గంగాధర్ ను నిలదీసి ప్రశ్నించగా వ్యాపారి ఎటువంటి సమాధానం ఇవ్వలేదని అన్నారు. పైగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని చెప్పి వెళ్ళిపోయాడని తెలిపారు. సోయా బస్తాలకు సంబంధించి బిల్లులు అడిగితే మహారాష్ట్ర కంపెనీకి చెందిన బిల్లులు ఇచ్చాడని, మీకు లైసెన్స్ ఉందా అని అడిగితే ఎటువంటి సమాధానం చెప్పలేదని రైతులు తెలిపారు. ఒక్కో బస్తాకు 15 క్వింటాళ్ల చొప్పున పంట వస్తుందని చెప్పారని, పంట మొత్తం నష్టం జరిగిందని రైతులు వాపోయారు. నష్టపోయిన రైతులందరికీ నష్టపోయిన కింద ఒక్కో విత్తన బస్తాకు 12 క్వింటాళ్ల నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ రైతులు ఏఈఓ ద్వారా భీమ్గల్ ఏడిఏ కు వినతిపత్రం అందజేశారు.

డబుల్ బెడురూమ్ ఇండ్లను త్వరగా పంపిణీ చేయాలి

నవతెలంగాణ-దోమకొండ



ముత్యంపేట గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం త్వరగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరుతూ దోమకొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజయ్‌రావుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి కొన్ని నెలలు అవుతున్నా ఇప్పటి వరకు పంపిణీ చేయలేదని, గ్రామంలోని అర్హత ఉన్న నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా అల్లకొండ లింగం

నవతెలంగాణ-నందిపేట్



వెల్మల్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుగా అల్లకొండ లింగం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .మున్నూరు కాపు సమస్యల పై పోరాడుతూ అన్నివేళలాలో అందుబాటులో ఉండి వారి పక్షాన నిలబడతన్నన్నారు. కమిటీ సభ్యులు వారిని పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బైన సాగర్ ,కోశాధికారిగా గంగాధర్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా రామ్మూర్తి రాజు ,కార్యదర్శులుగా నాగేష్ ,సుమన్, నవ కాంత్, బుచ్చన్న ఎన్నికయ్యారు

పర్మినెంట్ చేసేవరకూ సమ్మె

- స్పష్టం చేసిన అంగన్‌వాడీ ఉద్యోగులు
- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభం



పిట్లం : సమ్మెను ప్రారంభిస్తున్న నాయకులు



లింగంపేట్ : మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమను పర్మినెంట్ చేసేవరకూ సమ్మె విరమించబోమని అంగన్‌వాడీ ఉద్యోగులు స్పష్టం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పలు మండల కేంద్రాల్లో మొదటి రోజు సోమవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు.

పిట్లం : అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసెంతవరకు సమ్మె విరమించబోమని సిఐటియు ఉపాధ్యక్షులు ఎండి ఖలీమ్ డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ముందుగా ఆర్అండ్‌బీ రోడ్డుపై నిర్వహించిన రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు చేపట్టిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్‌ల నిరవధిక సమ్మెను మొదటి రోజున ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాధికారులు సమ్మె విచ్ఛిన్నం చేయడానికి ఏవేవో కుట్రలు, కుతంత్రాలు ఎన్ని తలపెట్టిన వాటికి అధైర్య పడకుండా మనమందరం ఏకతాటిపైయుండి ప్రభుత్వం దిగివచ్చేలా సమ్మెను విజయపథంలో తీసుకెళ్లి మన కనీస డిమాండ్స్ నెరవేర్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి కుమ్మరి రాధా, సెక్టర్ లీడర్లు అనురాధ, జంగం సుమలత, కారేగాం అనురాధ, మద్యల్ చెర్వు పార్వతి, లీడర్లు మానెమ్మ, శ్రీవాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

తాళాలు పగులగొట్టడం దిగజారుడు తనానికి నిదర్శనం..

అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగుల కొట్టి స్వాధీనం పరచుకోవడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి కలీం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్లు కొన్ని ఏండ్ల నుండి అనేక సమస్యలతో సతమమతమవుతూ కాలమేళ్ల దీస్తున్నా సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వం కఠినంగా ప్రవర్తిస్తూ వారి అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి స్వాధీనపరుచుకుని ఐకెపి వివోఏలకు బాధ్యతలు అప్పజెప్పడం దారుణమని ఆయన మండిపడ్డారు. సామరస్యంగా సమ్మె చేస్తున్న వారితో సంప్రదింపులు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి దిగజారుడు తనానికి దిగడం పిరికిపంద చర్యని విమర్శించారు. మహిళల ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు నిలబడలేక కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. ప్రభుత్వం ఇదే పంథా కొనసాగిస్తే త్వరలో రానున్న ఎన్నికలలో మా సత్తా ఏంటో ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

మహనీయుల విగ్రహాలకు అంగన్వాడీ టీచర్ల వినతి..

వర్ని(రుద్రూర్) : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె మొదటి రోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలవేసి వినతిపత్రాలు అందజేశారు. బిఆర్ఎస్ బాన్సువాడ ఇంచార్జి పోచారం సురేందర్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్ మాటాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 48 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్లతో, ఆయాలతో సేవలు ఉపయోగించుకుంటుందని అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. కొంతమంది అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేశారని, వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వంజరి పద్మ, మండల కార్యదర్శి బి గంగా మణి, మండల కోశాధికారి పత్తి ప్రతిమ, ఉపాధ్యక్షురాలు సాయిలీల, రుక్మిణి, కవిత, మంజుల, లక్ష్మి, కాజాబి, షరీఫా, హైమది బేగం, శాంత, సావిత్రి, నజీమ్, హున్నిసా తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ అధికారులకు, అంగన్‌వాడీ టీచర్లకు ఫైర్ కొనసాగింది. సెంటర్ తాళం అధికారులు పగలగొట్టే ప్రయత్నం చేయగా సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు అడ్డుకొన్నారు. తాము 50 ఏండ్ల నుంచి ఉద్యోగం చేస్తున్నామని తమ సమస్యలు ప్రభుత్వాలను అడగటం తప్పా అని అధికారులను నిలదీశారు.

బోధన్ : తమ న్యాయమైన సమస్యలను సర్కారు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బోధన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు, ఆయాల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం స్పందించే వరకు నేటి నుండి అంగన్వాడి కేంద్రాలను మూసి నిరవధిక సమ్మెకు పూనుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గత 42 సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్లు సర్కారుకు సేవ చేస్తున్నారని, అయినా తెలంగాణ సర్కారు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ ఇప్పటివరకు అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు కనీస వేతనాలను అమలు చేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చేసిన వాగ్దానం నీటిమూటలాగా మారిందన్నారు. ప్రభుత్వంతో పలు దఫాలుగా చర్చలు జరిపిన తర్వాతనే అంగన్వాడి టీచర్లు ఆయాలు నిరవధిక సమ్మెకు వెళ్లారని తెలిపారు. ఈ నిరవధిక సమ్మెలో సిఐటియు జిల్లా నాయకులు కుమారస్వామి, అంగన్వాడీ టీచర్లు లావణ్య, రేణుక, గంగామణి, విక్టోరియా రాణి, అనీస్, పద్మ, అనిత, సవిత, శ్యామల, కవిత, స్వర్ణలత, రాధిక, జయసుధ, మేరీ, తారతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

తాళాలు పగులగొట్టి అంగన్వాడీ కేంద్రాలను తెరిచిన అధికారులు..

రామారెడ్డి : అంగన్వాడీ టీచర్ల, ఆయాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం నుంచి ధర్నాకు దిగుతున్నామని, గత కొద్ది రోజుల నుండి సంబంధిత అధికారులకు సమ్మె నోటీసును ఇచ్చి, సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మెలో మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు బయలుదేరి వెళ్లారు. ఎలాగైనా సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రభుత్వ కుట్రతో, అంగన్వాడి అధికారులు, పంచాయతీ సిబ్బంది అంగన్వాడి సెంటర్ల తాళాలను అక్రమంగా ధ్వంసం చేసి, మండలంలోని రెడ్డిపేట్, సింగరాయపల్లి, రెడ్డిపేట తండా, మద్దికుంటలో అంగన్వాడీ కేంద్రాలను తెరచడం, సరైనది కాదని, ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకొనడం, అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, ఉద్యమాన్ని అణిచివేయడానికే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారని అంగన్వాడీ టీచర్లు ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలని, అక్రమంగా అంగన్వాడీ సెంటర్లను తెరవ వద్దని, సమ్మెకు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపాలని కోరారు.

జుక్కల్ : అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జుక్కల్ మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ముందు సిఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయూ నాయకుడు సురేష్ గొండ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతు అనేక పోరాటాలు చేశారని వివరించారు. ఆగస్ట్ 18వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో చర్చలకు ఆహ్వా నించిందని, దాంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని తెలిపారు. నేడు అధికారుల వేధింపులతో పాటు హామీలకు భిన్నంగా స్పందించడంతో గత్యంతరం లేక నిరవధిక సమ్మె బాటపట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రానికి చేరుకున్న అంగన్వాడి కార్యకర్తలకు అధికారులు బెదిరిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌గౌడ్ మండిపడ్డారు. లింగంపేట్‌లో అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె వద్దకు చేరుకుని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత 6 నెలలుగా తమ న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా, మంత్రులను కలిసినా సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. దానితో సెప్టెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మెకు దిగాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఈ సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలు మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు హసీనా బేగం, నిర్మల, కల్పన, విజయలక్ష్మి, హేమలత, కృష్ణవేణి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : అంగన్వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యాదమ్మ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మెలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు, రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ కార్యకర్తలకు 10లక్షల రూపాయలు చెల్లించాలని తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సీఐటియు ఆధ్వర్యంలో బాన్సువాడ డివిజన్ పరిధిలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రవీందర్, ఖలీల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు రూ.10 లక్షలు, మినీ టీచర్లకు రూ. 5 లక్షల బెనిఫిట్స్ అందజేయాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి నెలకు రూ. 26 వేలు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. కనీస వేతనాలు 26,000 ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు 10 లక్షలు టీచర్ కు ఆయాకు ఐదు లక్షలు అదే విధంగా టీచర్ రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి తెలంగాణ ఉద్యమంలో అంగన్వాడీ టీచర్లు కూడా కీలకంగా పాల్గొన్నారు వెంటనే వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తా ఉన్నాను ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్ కొండ బాన్సువాడ ప్రాజెక్టు అధ్యక్షులు మహాదేవి శివగంగా రేణుక సోనీ విజయ తదితరులు పాల్గొన్నారు.



వర్ని: మహనీయుల విగ్రహాలకు వినతి



జుక్కల్‌లో..



భిక్కనూర్‌లో..



రామారెడ్డి : అంగన్‌వాడీ తాళం పగులగొడుతూ..



బోధన్‌లో..



నసురుల్లాబాద్‌లో..

ఆశాల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-రామారెడ్డి/రెంజల్

ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి సోమవారం డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశావర్కర్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, వారికి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేం దర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమ సమ యంలో కేసీఆర్ కాంట్రాక్టు ఉద్యోగాలు ఉండదని చెప్పి, కాంట్రాక్టు ఉద్యోగులతో గత పది సంవత్సరాలు వెట్టిచాకిరి చేయించి, న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఉద్యమిస్తే, అక్రమంగా అరెస్టులు చేస్తూ, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో రుక్మిణి, ప్రమీల, మంజుల, వనిత, అమల, కళావతి తదితరులున్నారు.



రెంజల్‌లో అరెస్టయిన ఆశాలు..

ఆశావర్కర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..

రెంజల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రకటించడంతో ముందస్తుగా వారిని హైదరాబాద్ వెళ్లకుండా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గత కొన్ని రోజులుగా తమకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలంటూ చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రకటించడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలి పారు. ఆశావర్కర్ల మండల అధ్యక్షురాలు లావణ్య, కార్యదర్శి రేఖ, కోశాధికారి సుజాత, రేవతి మండలంలోని ఆశావర్కర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు, ఆర్మీ జవాన్లకు సన్మానం



ఉపాధ్యాయుడిని, ఆర్మీ జవాన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న ఆలూరు నివాసి వేల్పూర్ శ్రీనివాస్, ఆర్మీ జవాన్ గా సేవలందిస్తూ స్వగ్రామానికి వచ్చిన మెట్పల్లి హర్షిత్ సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ ఆలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చే గురువు ఒకరు, దేశ సరిహద్దులో దేశ రక్షణ కోసం ఇంకొకరు గ్రామానికి రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకువచ్చారన్నారు. అవార్డ్ గ్రహీత వేల్పూరు శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన ఊర్లో ఆత్మీయుల మధ్య చేస్తున్న ఈ సన్మానం ఎంతో విలువైనది అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వీడిసి అధ్యక్షులు బార్ల గణపతి, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు రేగుళ్ల రజనీకాంత్, జీపీ పాలకవర్గ సభ్యులు, స్పాట్ యూత్ అసోసియేషన్ సభ్యులు, మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, విగ్నేశ్వర ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ ద్వారా పౌష్టికారం అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగిన అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిస్కారం అయ్యేంత వరకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీచేసింది. ఈ సందర్భంలో మండలంలోని అంగన్ వాడి కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు తక్షణ చర్యలు చేపట్టారు. కేంద్రాలలో ఉన్న వస్తువులను, పరికరాలను సరి చూశారు. పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని పంచాయతీ ద్వారా అందజేయనున్నట్లు ముప్కాల్ పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ మాదవి, పంచాయితీ సెక్రటరీ విజయ్ కుమార్, పంచాయతీ సిబ్బంది సాంబయ్య, మల్లేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఫతేపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 26వేల 900 రూపాయలు 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఎస్సై గంగాధర్ కు అప్పగించారు. ఎనిమిది మందిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కల్లు గీతా పారిశ్రామిక సంఘం ఎన్నిక

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా బాలకిషన్ గౌడ్ ను ఎల్లారెడ్డి పట్టణ కళ్ళు గీత కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వేణుగౌడ్ డైరెక్టర్లుగా ప్రతాప్ గౌడ్, భాగ్యవతి బాలమణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌడ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన గౌడ సంఘ సభ్యులకు పాల్గొన్నారు.

సరిపడా యూరియా ఇవ్వాలి

ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

రైతాంగానికి యూరియా అవసరమైనంత సరఫరా చేయాలని, వర్షాభావం వల్ల అన్ని రకాల పంటల దిగుబడి తగ్గినందువల్ల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఏఐపికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సోమవారం మార్క్స్ భవన్ హైదరాబాదులో కామ్రేడ్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించ పలుతీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార వర్గాలకు అవకాశం కల్పించడంతోపాటు మార్క్‌ఫెడ్ అధికారులు యూరియా స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులో తీసుకురావకపోవడంతో సుమారుగా మూడు లక్షల టన్నుల యూరియా కొరత ఏర్పడిందని దీనికి తోడుగా యూరియా కొనుగోలు చేసిన రైతుకు ఇతర ఎరువులు తీసుకుంటేే తప్ప యూరియా ఇవ్వమని ఒక శరతు విధించడం సమంజసం కాదని సమావేశం అభిప్రాయం పడింది.

సహకార సంఘాల ద్వారా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో వర్షాభావంతో పంటల దిగుబడి 30 శాతం తగ్గిందని రైతులు, నిపుణుల నివేదికలు తెలియజేస్తున్నాయి. దిగుబడి తగ్గిన అన్ని పంటలకు వ్యవసాయ అధికారులతో సర్వే జరిపించి తగ్గిన దిగుబడి పంటలకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కార్యవర్గం తీర్మానించింది. జిల్లాలో నకిలీ సోయా విత్తనాలు సరఫరా చేసిన కరిష్మా,, బాహుబలి,,, అంకుర్,, మైక్రో11.. శుభం... బెసార వెరైటీ విత్తనాలను సుమారుగా 50వేల ఒక వంద పన్నెండు ఎకరాలకు ఇచ్చి ప్రతి రైతుకు ఎకరానా 15 వేల నుంచి 20 వేల నష్టాన్ని కలిగించాయి. వ్యాపారులపై పిడి చట్టాన్ని నమోదు చేసి శిక్షించాలని ,,, చేత రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని లేదా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేసింది.

ఏకకాలంలో బ్యాంక్ అప్పులను, ప్రవేట్ అప్పులను వడ్డీతో సహా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని, ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన పంటలకు వర్తించే విధంగా, అన్ని రకాల పంటలను బీమా పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్.. ఉపాధ్యక్షులు కే.. రంగన్న... రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..%ఎ%. ప్రభాకర్... పై తీర్మానాలను అమలు చేయించుకోవడానికి రాష్ట్ర, కేంద్ర, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి అక్టోబర్ మొదటి వారంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనకు పునుకోవాలని పిలుపునిచ్చారు.

మరోవైపు రైతుబంధు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు.. వందలఎకరాల భూస్వాములకు ఇస్తూ సుమారుగా 6000 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం వృథా చేస్తుందని విమర్శించారు. పోడు భూములను అర్హులైన వారందరికీ ఇవ్వాలని, ఒకవైపు 10 ఎకరాల వరకు కబ్జాలో ఉన్నవారికి పట్టా ఇవ్వాలని సూచించినప్పటికీ ఆదివాసి, గిరిజన కుటుంబాలు 5, 6 ఎకరాల కబ్జాలో ఉన్న వారికి కేవలం, అరెకరము, ఎకరం పట్టా ఇచ్చి చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సంఘాన్ని బలోపేతం చేయడానికి మండల డివిజన్ గ్రామ కమిటీల నిర్మాణానికి పునుకోవాలని పటిష్టం చేయాలని కోరారు.